

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 15 అక్టోబర్ 2025 పేజీలు 11


## యూసఫ్ గూడలో బూత్ స్థాయి సమావేశం

- హాజరైన ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,
- నవీన్ యాదవ్ మెజార్టీ లక్ష్యంగా పనిచెయ్యాలి
- రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, సీతక్క






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ నియోజ కవర్గం లోని యూసుఫ్ గూడా, వెంగల్ రావు నగర్ డివిజన్లకు సంబందించిన ఉప ఎన్నిక భాగంగా బూత్ స్థాయి మీటింగ్ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూసుఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ బుతూ మీటింగ్ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రులు, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, సీతక్క..ఎంపీ%డ% సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్- శివసేన, తెలంగాణ సంస్కృతి సారధి చైర్మన్-జి వెన్నెల,


మిగతా 2లో


శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని

## అన్ని చెరువులకు మహర్దశ

### పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను సుందరీకరిస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువును సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగల దో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణ నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్ ,సుదేశ్ సీఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ప్రకారం ప్రణాళికలు సిద్ధంచేసి

## పక్కాగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పిల్లల రక్షణ, నాణ్యమైన విద్యా బోధనకు క్యాలెండర్ ప్రకారం తగిన ప్రణాళికను సిద్ధంచేసి పక్కాగా అమలు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోనిన సమావేశంలో క్లాప్ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని పిల్లల రక్షణ,నాణ్యమైన విద్యా బోధన,స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించుటలో క్యాలెండర్ ప్రకారం తగిన ప్రణాళికలు సిద్ధం చేసి,పక్కాగా అమలు చేయాలన్నారు. నగరంలోని క్రిటికల్ ప్రాంతాల్లో నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచి పిల్లలకు హక్కులు,చట్టాలు,సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లాలో అనాథ పిల్లలకు బర్త్ సర్టిఫికేట్లు,ఆధార్ కార్డు ఏర్పాటుతోపాటు ఆరోగ్యశ్రీ సేవలను అందించడం జరుగుతుందన్నారు. అనాథ పిల్లల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని,12రకాల వైద్య సేవలు తప్పక అందాలని,నిరంతరం హెల్త్ క్యాంపులు చేపట్టి, మెరుగైన వైద్య సేవలు అదించాలన్నారు. ఫోక్సో కేసుల విషయంలో బాధితులకు నష్ట పరిహారం చెల్లింపుల విషయంలో ముందుండాలని, స్వచ్ఛంధ సంస్థలు పిల్లల రక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పిల్లల ఇనిస్టిట్యూట్స్ డిజిటలైజేషన్ చేపట్టాలని,పిల్లల రక్షణ విషయంలో నగరమంతటా పోలీసులు, షీ టీమ్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరి అబ్దుల్ జావీద్ క్లాప అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగిస్తూ పిల్లల హక్కులు,చట్టాలను పకడ్బందిగా


మిగతా 2లో


## నకిలీ పారామెడికల్ కాలేజీలను వెంటనే రద్దు చేయాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైద్య రంగానికి తీరని ద్రోహాన్ని చేస్తున్న గుర్తింపు లేని 400 పారామెడికల్ కళాశాలలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య కోరారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో అల్లైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఏహెచ్సిపిఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ అనుబంధ ఆరోగ్య నిపుణుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఏహెచ్సిపిఏ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కురుమళ్ళ వంశీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అల్లైడ్ హెల్త్ కేర్ కౌన్సిల్ వెంటనే ఏర్పాటు చేయాలని, నకిలీ గుర్తింపు లేని కళాశాలను మూసివేసి ఫీజులను వాపస్ ఇవ్వాలని,


మిగతా 2లో

# అంతర్జాతీయ జర్నల్ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ ఉన్నత విద్యా మండలి, చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, వైస్-చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, వైస్-చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.కె. మహమూద్ , కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ సమక్షంలో, రాజన్న సిరిసిల్ల జిల్లా గాంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరఫున ప్రచురితమైన ఇంటర్నేషనల్ జర్నల్ స్పెషల్ ఇష్యూ ను ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ప్రత్యేక సంచికను ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి , ప్రిన్సిపాల్, గాంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంపాదకత్వంలో, డా.ఇ. రామ్ భాస్కర్ రాజు , డా. టి. యుగంధర్ , అసోసియేట్ ప్రొఫెసర్లు కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్), హన్మకొండ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జె. శ్రావణ్ కుమార్ , గణితశాస్త్ర విభాగం, గాంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సహ సంపాదకులుగా పనిచేశారు. ఈ సంచికలో అంతర్జాతీయ ప్రచురణ ప్రమాణాలకు అనుగుణంగా 40 అధిక నాణ్యత గల పరిశోధన పత్రాలు కలవు. ఈ సంచికను విడుదల చేస్తూ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి, చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, నేడు ఎంతో వేగవంతం గా అభివృద్ధి చెందుతున్న విద్యా ప్రపంచం లో, మనం నేర్చుకునే, బోధించే, ఆవిష్కరించే విధానాన్ని జనరేటివ్ (కృత్రిమ మేధస్సు) ఒక పరివర్తన శక్తిగా మారుస్తుందని నొక్కి చెప్పారు. కంటెంట్ సృష్టి పరిశోధన సంశ్లేషణలో సహాయం చేయడమే కాక, ప్రాముఖ్యతను మెరుగుపరచడం, అభ్యసన అంతరాలను తగ్గించడం మరియు బహుళ-విషయాల సహకారాన్ని ప్రోత్సహించడంలో కూడా జనరేటివ్ ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. అయినప్పటికీ, సాంకేతికత మానవ మేధస్సు సృజనాత్మకతకు ప్రత్యామ్నాయం కాకుండా, దానికి తోడ్పాటునిచ్చేలా చూడటానికి విద్యా వ్యవస్థల్లో నైతిక పాలన, డిజిటల్ అక్షరాస్యత ఏఐ సాధనాల బాధ్యతాయుతమైన వినియోగం అవసరమని ఆయన ఉద్ఘాటించారు.అలాగే అంతర్జాతీయ జర్నల్ స్పెషల్ ఇష్యూను గణనీయమైన ఇంపాక్ట్ ఫ్యాక్టర్‌తో ప్రపంచ స్థాయిలో విజయవంతంగా ప్రచురించినందుకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి సంపాదక బృందాన్ని చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి అభినందించారు. జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన-ఆధారిత పత్ర సమర్పణలతో ముందుకు సాగడానికి రాష్ట్రంలోని అన్ని ఉన్నత విద్యా సంస్థలకు నిరంతర మద్దతును అందించడానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# విశాఖలో భారత్‌లో తొలి మెగా ఏఐ హబ్, డేటా సెంటర్

## గూగుల్-ఎయిర్‌టెల్ భాగస్వామ్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతి ఎయిర్‌టెల్, గూగుల్ భాగస్వామ్యం ద్వారా విశాఖపట్నంలో భారతదేశంలో తొలి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో 2026%-%2030 మధ్య సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి జరుగుతుంది. ఏఐ హబ్‌లో గిగావాట్-స్థాయి డేటా సెంటర్, సబ్సీ కేబుల్ స్టేషన్, ఎయిర్‌టెల్ నిర్మించే ఇంట్రా-సిటీ, ఇంటర్-సిటీ ఫైబర్ నెట్‌వర్క్ తదితర సదుపాయాలు ఉంటాయి. ఈ నిర్మాణం తక్కువ లేటెన్సీ, అధిక సామర్థ్యంతో భారత వినియోగదారులకు వేగవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. గోపాల్ విట్టాల్, ఎయిర్‌టెల్ ఎండి మాట్లాడుతూ విశాఖ ఏఐ హబ్ భారత్ డిజిటల్ భవిష్యత్తుకు కీలక కేంద్రం అవుతుంది. ఇది దేశంలో ఇన్నోవేషన్, డిజిటల్ ఇన్‌క్లూజన్, ఆర్థిక వృద్ధికి పునాదులు వేసే అవకాశం ఇస్తుంది. థామస్ కూరియన్, గూగుల్ క్లౌడ్ సీఈఓ మాట్లాడుతూ ఎయిర్‌టెల్‌తో కలిసి, భారతదేశంలో ఇంక్లూసివ్ గ్రోత్ కోసం అవసరమైన డిజిటల్ బ్యాక్‌బోన్ ను సృష్టిస్తాము. ఈ ప్రాజెక్ట్ ద్వారా, విశాఖపట్నం ఏఐ %డ% డిజిటల్ టెక్నాలజీ కేంద్రంగా మారి, దేశవ్యాప్తంగా వ్యాపారాలు, యువత మరియు సాధారణ ప్రజలకు ఏఐ సేవలు మరియు కనెక్టివిటీ అవకాశాలను అందిస్తుంది.ప్రధాన బుల్లెట్ పాయింట్స్: విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశంలో తొలి ఏఐ హబ్ %డ% డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఎయిర్‌టెల్-గూగుల్ స్ట్రాటజిక్ భాగస్వామ్యం. ప్రాజెక్ట్ మొత్తం సుమారు 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి, 2026%-%2030 మధ్య పూర్తి చేయనుంది.డేటా సెంటర్ గిగావాట్-స్థాయి ఆపరేషన్స్, సబ్సీ నెట్‌వర్క్, శుభ్ర ఇంధన వనరులతో ఏఐ లో అత్యంత డిమాండ్ ఉన్న పనులను చేయగల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఎయిర్‌టెల్ డేటా సెంటర్‌కు సమీపంలో, గూగుల్ ఇంటర్నేషనల్ సబ్సీ కేబుల్స్ కోసం అత్యాధునిక కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ (సీఎల్ఎస్) ను నిర్మిస్తుంది. ఎయిర్‌టెల్ విశాఖలో ఇంట్రా-సిటీ మరియు ఇంటర్-సిటీ ఫైబర్ నెట్‌వర్క్ సృష్టిస్తుంది, ఇది తక్కువ లేటెన్సీ, అధిక సామర్థ్యంతో గూగుల్ వినియోగదారులకు వేగవంతమైన అనుభవం ఇస్తుంది. ప్రాజెక్ట్ ద్వారా భారత్ డిజిటల్ బ్యాక్‌బోన్ స్థిరత్వం, డిజిటల్ ఇన్‌క్లూసివ్ నెస్, మరియు ఏఐ ప్రయోజనాలను దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడం లక్ష్యంగా ఉంది.

# క్యాలెండర్ ప్రకారం ప్రణాళికలు సిద్ధంచేసి పక్కాగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

అమలు తీరును ఆయన ప్రశంసించారు. పిల్లలకు వైద్యం అందించడంలో వైద్యాధికారులు ముందుండాలని, ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా అనాథ పిల్లలకు బర్త్ సర్టిఫికేట్స్.ఆధార్ కార్డులను అందించడంతో, ఆరోగ్యశ్రీ కార్డు జారీలో ఎంతో సులభతరం అయిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారార రూ. 10లక్షల వరకు ఈ పథకం వర్తించడం ఎంతో అభినందనీయ మన్నారు. డి.సి.పి. లావణ్య మాట్లాడుతూ ఆపరేషన ముస్కాన్‌వంటి కార్యక్రమాల్లో గుర్తించిన చిన్నారుల బంగారు భవిష్యత్‌కు తీసుకుంటున్న చర్యల గురించి ఆమె వివరించారు. స్లమ్ ఏరియాల్లో,ఇతర ప్రాంతాల్లో ఇంకా ఏక్కడైనా బిక్షాటన ,చైల్డ్ లేబర్ ఉన్నట్లయితే స్వచ్ఛంధ సంస్థలు తమకు తగిన సమాచారం అందించాలన్నారు. ఏక్కడైన బాల్య వివాహాలు జరగుతున్నట్లయితే వాటిని నివారించి చైతన్య పర్చాలని, చిన్నారుల సంరక్షణకు పోలీసు శాఖ నిరంతరం పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి,యూనిసెఫ్ ప్రతినిధి సోని జార్జ్, ఫిలిప్స్, అడిషనల్ డి.సి.పి. మాజీద్, బి.సి.,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ అధికారులు జి. ఆశన్న,ప్రవీణ్‌కుమార్,కోటాజీ,ఇలియాస్ అహ్మద్,దివ్యాంగుల శాఖ ఏ.డి. రాజేందర్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ జాన్సన్,సి.డబ్ల్యు.సి. మెంబర్ ప్రమోద,సి.డి.పి.వో.లు, పోలీసు అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూసఫ్ గూడలో బూత్ స్థాయి సమావేశం







**మొదటి పేజీ తరువాయి :**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, ఖైరతాబాద్ కార్పొరేటర్%డ%కాంటస్టెడ్ ఎమ్మెల్యే విజయ రెడ్డి, అజారుద్దీన్, కార్పొరేటర్ సీ.ఎన్ రెడ్డి, మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. నాయకులు..పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని మరింత ఘనంగా నిలపడం మనందరి బాధ్యత. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకం అవ్వాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రతి ఓటరుకు చేరవేయాలి. బూత్ స్థాయి నుంచి మన బలం కనిపించాలని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలోఅభివృద్ధి చెందుతున్నారు..ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రతి బూత్ స్థాయి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి.. మనం కలిసికట్టుగా కష్టపడితే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఉత్సాహపరిచారు.

# నకిలీ పారామెడికల్ కాలేజీలను వెంటనే రద్దు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**పారామెడికల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బందికి బేసిక్ వేతనం రూ .30 వేలు ఇవ్వాలని, పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నకిలీ కళాశాలల పై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వివరిస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమసంధానకర్తగా డాక్టర్ రజిని వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ తెలంగాణ కన్వీనర్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్, తెలంగాణ పారామెడికల్ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ , బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ ప్రశాంత్ కుమార్, శివరాం, ప్రసాద్, ఎం రాము, వెంకటేష్, అత్తర్, రాజా గౌడ్, పవన్, విశ్వనాథ్, శ్రీకాంత్, సత్యం, అజయ్ తదితరులు పాల్గొన్నారు



బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ చేతులమీదుగా బీఫాం అందుకున్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్. / **జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్**

# ఈనెల 18న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేద్దాం

**బిసిల 42 శాతం రిజర్వేషన్లను సాధించుకుందాం**

**అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాథం**




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసి జెఎసి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన జరపతలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం కోరారు. 18న జరిగే బంద్‌లో ప్రతి బిసి బిడ్డ పాల్గొనాలని, ముఖ్యంగా విశ్వకర్మలంతా బంద్ కార్యక్రమంలో పాల్గొని తమ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. 18న బంద్‌ను పురస్కరించుకొని బిసి జెఎసి ప్రతినిదులతో కలిసి నగరంలోని అమర వీరుల స్థూపం వద్ద బంద్ పోస్టర్‌ను జగన్నాదం ఆవిష్కరించారు. బిసిల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషన్లు కావాలంటునే పాలకవర్గాలు ప్రకటిస్తు మరో దికుక ప్రకటించిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కేసులు వేసి రిజర్వేషన్లు అడ్డుకోవడం హేయమైనచర్య అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబడ్డ బడుగుల ఎదుగుదలను అడ్డుకోవడం కోసమే అగ్రవర్ణాలు రిజర్వేషన్లను అడ్డుకుంటున్నాయని ఈ విషయాలను బడుగు బలహీనవర్గాలు గమనించి మనమెంతో మనకంత వాటా అనే నినాదంతో హక్కుల సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే బిసి జెఎసి పిలుపు మేరకు 18 న జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కౌలె జగన్నాదం కోరారు.

## 101 సంవత్సరాల వైద్యుడు డా. ఓ.ఏ శర్మ ఇక లేరు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : డాక్టర్ ఓరుగంటి ఆంజనేయ శర్మ ( 101సంవత్సరాలు/ఓ ఏ శర్మ)ఛాతి సంబంద వైద్యులు నిండు నూరేళ్ల జీవించారు(పుట్టిన తేదీ:,08.03. 1925). ఈనెల12న ఉదయం 7.30గం.లకు కన్నుమూశారు.వీరు తమ బోధనా వృత్తిలో ఉస్మానియా వైద్య కళాశాల హైదరాబాద్/ తిరుపతి వేంకటేశ్వర వైద్య కళాశాల/గుంటూరు వైద్య కళాశాల లో ఎన్నో గణనీయమైన సేవలను అందించారు.సూపరింటెండెట్ గా టీబీ చెస్ట్ డిజీసెస్‌హాస్పిటల్లో బాధ్యలు నిర్వహించారు.మెడికల్ హెల్త్ సర్వీసెస్ ఆడిషనల్ డైరెక్టర్ గా / ఓయూ మెడికల్ కాలేజీ ప్రొఫసర్ గా పనిచేసారు.1983 లో పదవీ విరమణ చేశారు.రిటైర్ అయ్యాక 9సంవత్సరాలు ఇరాన్ / సౌదీ అరేబియా దేశాల్లో వైద్య సేవలు అందించారు.సామాన్యులకు వైద్య సంబంద పరిభాష అర్థం అయ్యేందుకు పదకోశం డి క్షనరీ ( ఇంగ్లీష్ ఇంగ్లిష్ తెలుగు) రాశారు.విజ్ఞాన సాహిత్య వినోద అంశాలపై 25కు పైగా పుస్తకాలను ఇంగ్లీష్/తెలుగులో విలువరించారు. రామకృష్ణ మటం వివేకానంద హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య సేవలు అందించారు.ఈ వివరాలను ఓ ఏ శర్మ కుమారులు -ఓరుగంటి రవీందర్ / ఓరుగంటి ఓరుగంటి రఘు కిషోర్/కుమార్తె వాణి శాస్త్రి తెలిపారు

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలు




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్: ప్రస్తుతం ప్రపంచానికి గాంధీ తత్వాలు అవసరమని, దేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని తెలంగాణ శాసన మొదటి సభ పతి మరియు శాసనమండలి సభ్యులు మధుసూదనాచారి అన్నారు. సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అబిడ్స్ లోని బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి ముగింపు ఉత్సవాలలో భాగంగా అంతర్జాతీయ అహింస దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జాతిపిత మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం మాత్రమే కాకుండా సత్యం, అహింస మార్గాలను చూపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించి ఆయన ఆశించిన సుసంపన్నమైన భారతదేశం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా నుంచి విచ్చేసిన అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్ మాట్లాడుతూ గాంధీ జీవితంలోని ఎన్నో ఘట్టాలను గుర్తు చేస్తూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో , తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖ హాస్యనటుడు డాక్టర్ బాలిరెడ్డి పృథ్వీరాజ్ ,ఫిట్నెస్ ట్రైనర్ శ్రీమతి అనుప్రసాద్, నటి, పాత్రికేయులు శ్రీమతి సంధ్యా జనక్,తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సహకార్ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల హేమంత్ స్వాగత ఉపన్యాసం చేసి చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ డి శ్రీలత, డాక్టర్ నజ్మా సుల్తానా,డాక్టర్ రమేష్ బాబు, తరుణ్ కుమార్ మెహతా, , కటకం భాస్కర్ గుప్తా, కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్, గుండేపల్లి శ్రీనివాస్, కాకి నరసింహ ముదిరాజ్, ఆసియా బేగం, పొట్లకాయల వెంకటేష్ ముదిరాజ్, ప్రసన్న, మమ్మదీ ఫాతిమా, సంపత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, చంద్రశేఖర రావు, కదిరి మంగళం సావిత్రి, బుఖ్య బాలు నాయక్ , పి. భరత్ రెడ్డి లను శాలువా, పూలమాల,జ్ఞాపిక ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు కుమారి జయనబ్ ఫాతిమా, జీ. వేణుగోపాల్, శ్రీ బిచ్చుకారి సూర్య, కుమారి బి అక్షిత, కుమారి భార్గవి కుమారి ముక్తారాణి కుమారి జవారియ తహసీన్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కుమారి మేఘనా రెడ్డి కుమారి కందునూరి శ్రీ వంశీ కూచిపూడి భరతనాట్యాలు ఆహుతులను అలరించాయి.



కే.విజయలక్ష్మి( 75/నాగోల్) సెప్టెంబర్5న అనారోగ్యంతో మరణించారు.కే.రాజేష్ చిక్కడపల్లి గ్రంధాలయ ఉద్యోగి.గ్రంధాలయ విజయలక్ష్మి ల మృతి పట్ల గ్రంధాలయ ఉద్యోగులు సంతాపం ప్రకటిచారు. కే.రాజేష్ అనుపమ రన్వీర్ రూయీ రియా – మేకలసత్యనారాయణ మేకల సురేఖ– కె.సుభద్ర...కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ధైర్యంగా ఉండాల కోరారు.

# తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన తెలంగాణ టాక్స్ ప్రాక్టిష నర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పల్లపోలు హరినాథ్ రెడ్డి ప్యానల్ అత్యధిక మెజారిటీతో గెలిచింది. టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో హరినాథ్ రెడ్డి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం నిజాం క్లబ్ లో జరిగిన 2025–27 నూతన కమిటీని టాక్స్ ప్రాక్టిషనర్స్ ఘనంగా సన్మానించారు. కార్యవర్గంలో ఉపాధ్యాక్షులుగా కె.హు స్సేన్ వలి, ఎం.రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైర రమేష్, కోశాధికారిగా సాదు రామారావు, ఉప కార్యదర్శులుగా బాగుల శ్రీనివాస్, జి.రమేష్, ఈసీ మెంబర్స్ గా ఎం.వి.ఎల్. నరసింహారావు, షైక్ ఏజాజ్, కేవీ.రామశాస్త్రి, మహేందర్ రెడ్డిలు ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై సభ్యులకు జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో అవగాహన పెంచడంతో పాటు వాట్స్ యాప్ గ్రూపు, జూమ్ మీటింగ్ ద్వారా సందేహాలను పరిష్కరి ంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమ అసోసియేషన్ కు ల్యాండ్ కేటాయించాలని హరినాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

## ఏషియన్ పెయింట్స్ 'అమెగో క్లాసిక్ హోమ్ స్టూడియో' ప్రారంభం

### - హైదరాబాద్‌లో ఇంటీరియర్ డెకర్ ప్రపంచానికి సరికొత్త గమ్యం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : దేశంలో అగ్రగామి ఇంటిగ్రేటెడ్ డెకర్, లైఫ్‌స్టైల్ బ్రాండ్ ఏషియన్ పెయింట్స్ హైదరాబాద్‌లోని సన్ సిటీలో ఉన్న హైదర్‌షాకోట్ లో 'అమెగో క్లాసిక్ హోమ్ స్టూడియో'ను ప్రారంభించింది. పదిహేను వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తులలో ఈ కేంద్రం ఉంది. ఒకే చోట పూర్తి హోమ్ డెకర్ సొల్యూషన్స్ అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేశారు. ఈ స్టోర్‌ను 1994 నుంచి ఏషియన్ పెయింట్స్‌తో అనుబంధంగా ఉన్న అయాజ్ అలీ ఖాన్ (సోహైల్) నిర్వహిస్తున్నారు. ఈ స్టోర్ 1997లో కలర్‌వరల్డ్ మెషీన్ ఇన్‌స్టాలేషన్ నుంచి 2011లో కలర్ ఐడియాస్ స్టోర్ ఫార్మాట్ వరకు అనేక ఆవిష్కరణలకు మార్గదర్శకత్వం వహించింది. ఈ కొత్త అమెగో క్లాసిక్ హోమ్ స్టూడియోను ప్రత్యేకమైన 'బ్యూటిఫుల్ హోమ్స్ డెస్టినేషన్' గా రూపొందించారు. ఇది వినియోగదారులకు సమగ్ర హోమ్ డెకర్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది. ఈ సందర్భంగా ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అమిత్ సింగిల్ మాట్లాడుతూ సంప్రదాయం, ఆధునికత కలిసిన నగరం హైదరాబాద్ అన్నారు. అమెగో క్లాసిక్ హోమ్ స్టూడియో ప్రారంభం ఆ ఆత్మను ప్రతిబింబించే వేడుకలాంటిదన్నారు. ఈ కొత్త బ్యూటిఫుల్ హోమ్స్ స్టూడియో ద్వారా హైదరాబాద్ నగరంలో ఏషియన్ పెయింట్స్ పూర్తి స్థాయి డెకర్ పరిష్కారాలను ఒకే చోట అందిస్తోందన్నారు. ఇది ప్రతి ఇంటి మూలను వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే అందమైన స్థలంగా మార్చే అనుభవాన్ని ఇస్తుందన్నారు. దీంతో ఏషియన్ పెయింట్స్ తన బ్యూటిఫుల్ హోమ్స్ రిటైల్ నెట్‌వర్క్ ను మరింత బలపరుస్తుందన్నారు. హైదరాబాద్‌లోని గృహ యజమానులు, ఆర్కిటెక్టులు, డిజైనర్లు.. డిజైన్, మెటీరియల్, సృజనాత్మకతను కలిసే స్థలంగా ఈ స్టోర్‌ను ఉపయోగించి ఇంటీరియర్స్‌ను అందమైన రూపంలో తీర్చిదిద్దుకోవచ్చని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE, I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT L.B.NAGAR**
O.S. No. 600 of 2025
Between:
1. T. Raja Rajeswari Akhila, W/o K. Chandra Sekhar and D/o Tenjelra Purushottam Aged about: 49 years, Occ: Private Employee, 2. Tanjelra Pushkal s/o Tenjelra Purushottam Aged about: 54 years, Occ: Business,R/o Tower No. 6, Flat No. 803, The Orchard Residency CHS. LBS Marg, Ghatpokar West,VTC: Mumbai, PO: Ghatkopar West, District: Mumbai Suburban, State: Maharashtra, Pin code: 400 086. Both the plaintiffs are current residents of R/o 5-2-87/402, Sri Venkateswara Towers, Tirumala Nagar, Meerpet Village, Uppal Mandal,Kapra Municipality, Ranga Reddy District, Telangana State - 500 040 .... Plaintiffs
AND
1. The Tahsildar, Uppal, Hyderabad, Telangana 500039
2. All Concerned .... Defendants
NOTICE
To
All Concerned
Please take notice that the above-named plaintiffs, have filed the suit for the Declaration of Legal Heirs status, deciding that they are the only legal heirs of Late Sri. Tenjerla Purushotham and Late. Smt. Tenjerla Subba Laxmi, Vide OS. No. 600 of 2025 on the file of the Hon'ble I Additional Junior Civil Judge Cum V Additional Judicial Magistrate of First Class at L.B. Nagar, and the same is posted on 03.11.2025 at 10.30 AM for submitting your objections, i.e. from third parties if any and also appearing either in person or through an advocate. If you fail to appear before the above-mentioned Hon'ble Court on that day, the case will be decided on merits in your absence.
SCHEDULE OF THE PROPERTY
All that the 1/2nd Undivided Share of Flat No.402, on the Third Floor, having Municipal Door No.5-2-87/402, (PTIN No.1010503579), of "SRI VENKATESWARA TOWERS", having with super built-up area 720 Sq. ft., together with an undivided share of land admeasuring 25.00 Square Yards., or 20.9 Square Meters, out of 800 Square Yards., on Plot Nos.152 & 153, in Survey No.7, Situated at Tirumala Nagar, Meerpet Village, Under GHMC Kapra Circle, Uppal Mandal, Ranga Reddy District, Telangana State. and bounded on the:North : Plot No.154, South : Neighbor's Land. East : 40' Wide Road West : Neighbor's Land. BOUNDARIES OF THE FLAT NO. 402, ON THIRD FLOOR: -North : Flat No.403
South : Open to Sky East : Flat No.401.
West : Open to Sky.
(By Order of the Court)
SD/- **M. Navakanth, Smt. Swathi Jangam**
**Smt. Shivani Srivastav**
Advocates, Office: Room No.9, Second Floor, Shrinath Commercial Complex, S.D. Road, Secunderabad - 500003.
Ph. No. 9848417653

**IN THE COURT OF THE HON'BLE 1 SENIOR CIVIL .JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
S.O.P.No. 96 of 2025
Between :
Andolu Vasundhara & others ..Petitioners
And
1.Union Bank of India & another ..Respondents
NOTICE
To
All concerned
Take notice that the petitioners filed the above S.O.P for Succession Certificate in favour of the Petitioner No. 1. The above OP is posted 23-10-2025. If any person or persons are having any objection in respect of the claim made by the petitioner may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
// BY ORDER OF THIS COURT //
M/S.**R.KIRAN NAIK**
Advocate
# Sukh Vihar, Sri Sai Baba Nagar colony, Amberpet, Hyderabad - 500 013.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA.**
O.S. No.697 of 2025
Between:
1. Smt. V N V Madhavi Latha & 2 Others ...Plaintiffs
and
1. The Tahsildar, Alwal Mandal, Medachal Malkajgiri District, Hyderabad.
2. All Concerned
To,
All concerned ...Defendants
NOTICE
Please take this notice, the plaintiffs filed the above case against defendants before this hon'ble court to declare plaintifs as Legal Hiers to Suit Schedule Porperty as the deceased Vakacharla Abhirama Chandra Murthy died on 14.04.2025, and the same is evident from the Death Certificate issued by the Greater Hyderabad Municipal Corporation, vide Registration No. 1448, dated 23.04.2025, leaving behind the Plaintiffs herein as his surviving family members to succeed to his estate. After the demise of the said Late Vakacharla Abhirama Chandra Murthy, the Plaintiffs herein stepped into the shoes of Late Vakacharla Abhirama Chandra Murthy as his surviving legal heirs and successors-in-interest, as per Section 8 of the Hindu Succession Act, 1956. Except the Plaintiffs herein there are no other legal heirs to said Late Vakacharla Abhirama Chandra Murthy. Further this hon'ble court ordered to take notice through paper publication calling upon for objection if any. Therefore, any persons having objection are hereby directed to appear in person or through counsel on above said date at 10:30 A.M. before the Hon'ble court, on 28-10-2025 failing which the matter will be decided in your absence on merits.
SUIT SCHEDULE PROPERTY
All that in Residential House bearing (Old H.No. 25-90/1/29) (New No. 1-23-142/1), on Plot No.29 admeasuring., 200.00 Sq. yds or equivalent to 167.2 Sq. Mtrs, in Survey No. 327 situated at Chittamma Nagar, Under Alwal Municipality, Malkajigiri Mandal, Ranga Reddy District (Now Medchal-Malkajgiri District), Secunderabad under the gram Panchayat of Raipole Village, Under S.R.O., VALLABHNAGAR: Bounded by : North: NEIGHBOURS HOUSE ON PLOT NO.30 South:25 FEET WIDE ROAD, East: NEIGHBOURS HOUSE ON PLOT NO.31, West . NEIGHBOURS HOUSE ON PLOT NO.27
\\ BY ORDERS OF THE COURT //
**T.CHAITANYA P. PRIYANKA,** ADVOCATES
CELL: 9398657502

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD**
OS No. 3696 OF 2025
Between:
Sunkara Brahmajee, S/o Late Sunkara Pandu Ranga Rao, Aged about 67 years, Occ: retired employee, R/o. 7-1-621/466, Sanjeeva Reddy Nagar, Hyderabad, Telangana ....Plaintiffs
AND
1. The Tahsildar, Ameerpet Mandal, Hyderabad
2. All Concerned ...Defendants
To,
All Concern,
Please be informed that the above-named Plaintiffs have instituted a suit seeking a declaration to declare the Plaintiff as legal heirs of the deceased Late. S. Pandu Ranga Rao and Late. S. Pandu Gnaneswari alias S. Gnaneswari.The said Suit is posted to 03.11.2025, any party concerned with the present Suit may file their Written Statement & Counters and appear before the Hon'ble Court.
Therefore, make it convenient to present yourself either in person or through the authorized agent or advocate if any concerns with the litigationbefore the above-mentioned court at 10-30 A.M. on 03.11.2025. Otherwise, the matter will take its due course.
(BY ORDER OF THE COURT)
**V. SHIVA SHANKAR**
ADVOCATE
O/o.H. No. 401& 402, 4th Floor, KVR Bhagawathi Pride, Himayatnagar, Hyderabad.
Mobile No: 9666235984
Counsel for Plaintiff

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**
O.S. No. 4186 of 2025
Between:
1. Mrs Reshma Deepak Jhangiani ...Plaintiffs
And
1. The Tahsildar, Asif Nagar Mandal,Hyderabad.
2. All Concerned ....Defendants
To,
All Concern
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the legal status ofLate Veena Prakash Sachdev Alias Veena Sachdev in O.S.No.4186of 2025 and the same is posted to 03-11-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
**GAURAV KWATRA**
Advocates
COUNSEL FOR PLAINTIFFS
#3-6-728,M1 & M2, " Sunny Palace"
Himayathnagar, Hyderabad-29

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ నార్త్ కాలనీలో విద్యుత్ అధికారుల బస్తీ బాట





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంగళవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు వారి సిబ్బందితో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, అసోసియేషన్ సభ్యుల సమక్షంలో విద్యుత్ శాఖ బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రాజేంద్రకుమార్‌ను సత్కరించి కాలనీలోని పలు విద్యుత్ సమస్యల గురించి వివరిస్తు వినతి పత్రం అందజేశారు. స్పందించిన అధికారులు కొన్ని సమస్యలను వారి సమక్షంలోనే పరిష్కరించారు. దానిలో భాగంగా వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్లలో విద్యుత్ శాఖ సిబ్బందితో వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 7, 7/1, 7/2, 7/3, 4/2, 4/3 లలోని విద్యుత్ స్థంభాల మధ్య ఉన్న లో టెన్షన్ వైర్లు ఒక దానితో ఒకటి తగల కుండా వాటి మధ్య దూరం ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శివకుమార్ మాట్లాడుతూ వైదేహినగర్ నార్త్ కాలనీలో దెబ్బతిన్న ఎలక్ట్రిక్ సిమెంట్ పోల్స్ స్థానంలో కొత్త ఎలక్ట్రిక్ పోల్స్‌ను ఏర్పాటు చేయిస్థామని, అవసరమైన చోట్ల విద్యుత్ స్థంభాల మధ్యన కేబుల్‌ను ఏర్పాటు చేయిస్తామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లలో ఇబ్బందులు తలెత్తకుండా సత్వర పరిష్కారమార్గాన్ని చూపిస్తామన్నారు. కాలనీల వాసులు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఉన్న చోట చెత్త చెదారాలు వేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోగుల రాంబాబు మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బస్తీబాట కార్యక్రమం వల్ల విద్యుత్ శాఖ అధికారులకు ఆ కాలనీలోని సమస్యలు ప్రత్యక్షంగా తెలుస్థాయని తద్వారా సమస్య పరిష్కారానికి సులభతరమవుతుందన్నారు. బస్తీ బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు, వారి సిబ్బందికి అసోసియేషన్ వారి తరపున జ్యూట్ బ్యాగులను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నంరాజు శ్రీనివాస్, నాగరాజు, వేణుగోపాల్, రామ్‌నాద్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, ఈమని క్రిష్ణ, రాజ్‌కిషోర్, శ్రీనివాస్, నూరుద్దిన్, పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సైదాబాద్ జువైనల్ హోమ్‌ను సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ అధ్యక్షుడు రామ్మోహన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సైదాబాద్ జువైనల్ హోమ్‌లో ఒక బాలుడి పై లైంగిక దాడి జరిగిన విషయం లో జువైనల్ హోమ్ సూపరిండెంట్ ఆఫ్జల్, మరియు గర్ల్స్ జూవైనల్ హోమ్ సూపరిండెంట్ మైథిలి గారిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది. అలాగే బాధిత పిల్లలను కలిసి అండగా నిందితుడు రామ్మోహన్ తరచూ తమపై లైంగిక దాడి చేసే వాడని తెలిపారు. ప్రస్తుతం నిందితుడు రెహమాన్ పోలీస్ కస్టడీలో ఉన్నాడు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ సోమ రామ్ మోహన్, లీగల్ అడ్వైజర్ స్రవంతి, ది నేషనల్ కంజ్యూమర్ రైట్స్ కమీషన్ వైస్ చైర్మన్ భార్గవి, చైల్డ్ అండ్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ ప్రెసిడెంట్ స్రవంతి, ఉమెన్స్ అండ్ సేఫ్టీ వింగ్ ప్రెసిడెంట్ స్వరూప పాల్గొన్నారు.

## ఘనంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు కార్యకర్తలు డివిజన్ వాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు జన్మదిన వేడుకలు మంగళవారం హైదర్ నగర్ డివిజన్ సమత నగర్ కాలనీ వార్డు కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ , హైదర్ నగర్ డివిజన్ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు, కాలనీ అసోసి యేషన్ సభ్యులు, కాలనీ వాసులు, నాయకులు, మహిళా నాయకురాళు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వదించి, చర్చ్ పాస్టర్లు నార్నె శ్రీనివాస రావు ప్రార్థనలు చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.





## నీటి సమస్యపై బీజేపీ సుదీర్ఘ పోరాటం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సాయి నగర్ కాలనీ నీటి సమస్యపై బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ ఎండిని కలసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రాజు మాట్లాడుతూ ఎండి సానుకూలంగా స్పందించి ఒక వారము రోజుల్లో నీటి సమస్యకి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఒక వేళ ఈ సమస్య పరిష్కారం కాకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జెల్లి సంతోష్ కుమార్, భూపాల్ రెడ్డి, వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోడౌన్‌లో నిల్వ ఉంచిన క్రాకర్స్‌ను స్వాధీనం చేసుకున్న సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గోడౌన్‌లో నిల్వ ఉంచిన రూ. 8లక్షల విలువైన వివిధ బ్రాండ్ల క్రాకర్స్‌ను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకుని ఓ నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. శాలివాహననగర్‌కు చెందిన రాం గుప్తా (38)మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాస స్థలంలో అక్రమంగా గోడౌన్‌లో టపాసులను నిల్వ ఉంచినట్లు,తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, ప్రత్యేకంగా మలక్‌పేట్ పోలీసులతోకల్సి గోడౌన్‌మీద దాడులు నిర్వహించి, ఓ నిందితుడిని అదుపులోకి తీసుకుని, సుమారు 8క్షల విలువైన క్రాకర్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో బి. సైదాబాబు, ఎస్.ఐ.లు ఎం. మధు,కె. రామారావు,పి.సి. నయీమ్‌ఖాన్,మలక్‌పేట్, ఆఫ్జల్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా ఉపయోగిస్తే వ్యర్థాలను తగ్గించవచ్చు

### -టీజీపీసీబీ జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్




సనత్ నగర్,మేజర్ న్యూస్:ఎలక్ట్రానిక్.. ఎలక్ట్రికల్ ఉత్పత్తులను బాధ్యతా యుతంగా ఉపయోగిస్తే ఈ-వ్యర్థాలను తగ్గింవచ్చని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డి.కృపానంద్ అన్నారు.సనత్ నగర్ లోని మండలి ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ ఈ-వ్యర్థాల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు.ఇందులో భాగంగా ఉత్పత్తి, రీసైక్లింగ్ పద్ధతుల ప్రాముఖ్యంపై చర్చించారు.ఈ సందర్భంగా అధికారి కృపానంద్ మాట్లాడుతూ సరైన నిర్వహణ, మరమ్మతు,పునర్వియోగం ద్వారా పరికరాల జీవిత కాలాన్ని పొడిగించడం ద్వారా వ్యర్థాలను తగ్గింవచ్చన్నారు.అదే విధంగా వనరులను కూడా ఆదా చేయొచ్చని పేర్కొన్నారు. ఇపిటిఆర్ఐ ప్రాజెక్ట్ ఫ్యాకల్టీ శ్రీహర్ష మాట్లాడుతూ తయారీదారులు, రీసైక్లర్లు, రిఫర్బిషర్లు, ఉత్పత్తిదారులు ఈ-వ్యర్థాల సేకరణలో ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు.మండలి సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ దయానంద్ మాట్లాడుతూ పౌరులకు నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రిక్,ఎలక్ట్రానిక్ వస్తువులను ఏ విధంగా రిసైక్లింగ్ కు అప్పగించాలో అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్ల్యుజి ప్రసన్నకుమార్,ఎర్త్ సైన్స్ ప్రతినిధి ఫ్రాంక్లిన్,రీసైక్లర్ ఖర్గే,కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్లు,సీనియర్ అధికారులు తదితరులున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన ఈస్ట్ జోన్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈస్ట్ జోన్ పరిధిలో గత 30 రోజుల్లో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న,దొంగిలించబడిన సుమారు రూ. 25లక్షల విలువైన 100 మొబైల్ ఫోన్లను ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బి. బాలస్వామి ఆధ్వర్యంలో అంబర్‌పేట్‌లోని డి.సి.పి. కార్యాలయంలో సంబంధిత మొబైల్ యాజమానులకు ప్రత్యేకంగా కార్యాలయానికి పిలిపించి, మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ మేరకు డి.సి.పి. కార్యాలయంలో డి.సి.పి. బాలస్వామి ప్రత్యేకంగా అదనపు డి.సి.పి. నర్సయ్య,జోన్ పరిధిలోని ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లతోకల్సి బాధితులకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా డి.సి.పి. బి. బాలస్వామి మాట్లాడుతూ తమ జోన్ పరిధిలో ఫోన్లను పోగొట్టుకున్న,దొంగిలించబడిన ఫోన్లపై బాధితులు పోలీస్ స్టేషన్‌కువచ్చి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తమ పోలీసులు ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని,సెంట్రల్ ఈక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్,టెక్నికల్ సర్వేలియన్స్,కో-ఆర్డినేషన్‌తోపాటు మొబైల్ సర్వీస్ ప్రొవైడర్‌ల సహకారంతో మొబైల్‌ల స్థావరాన్ని గుర్తించి, వంద మొబైల్ ఫోన్లను తమ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహరించి రికవరి చేయడం జరిగిందన్నారు. రికవరీ చేసుకున్న ఫోన్లను ఐ.ఎం.ఈ.ఐ. నెంబర్లద్వారా అసలైన ఫోన్ యాజమానులను గుర్తించి, వారికి తమ పోలీసులు తగిన సమాచారం అందజేసి, బాధితులకు ఫోన్లను అందజేయడం జరిగిందని డి.సి.పి. బాలస్వామి తెలిపారు.

# పార్కు స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను వెంటనే రద్దు చేయాలి

▶▶ వినియోగంలో ఉన్న పార్కును కబ్జా చేసేందుకు చూసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి ▶▶ రెవిన్యూ మంత్రి పొంగులేటికి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలనీలో వినియోగంలో ఉన్న శ్రీ ఛత్రపతి శివాజీ పార్కును కొంతమంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అట్టి రిజిస్ట్రేషన్ లను వెంటనే రద్దు చేయాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన కాలనీ వాసులతో కలిసి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. జిహెచ్‌ఎమ్‌సి పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీపురం కాలనీలో సాహెబ్‌నగర్ రెవిన్యూ సర్వేనెంబర్ 200 లలో 1967 సంవత్సరంలో లే అవుట్ ఏర్పాటు చేసిన సందర్భంలో సుమారు 5 వేల గజాల స్థలాన్ని పార్కు కోసం, కొన్ని చోట్ల కమ్యూనిటీ హాల్ కోసం, క్రీడా ప్రాంగణం కోసం స్థలాలను వదిలి పెట్టారని, అందులో భాగంగానే ప్రభుత్వం నుంచి లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించుకొని పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని వివరించారు. అట్టి స్థలాలను కొందరు వ్యక్తులు వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ తో కలిసి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, అట్టి రిజిస్ట్రేషన్ పత్రాలను వెంటనే రద్దు చేసి కాలనీ వాసులకు న్యాయం చేయాలని, తప్పుడు పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసిన ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ పైన, రిజిస్ట్రర్‌చేసుకున్న వ్యక్తులపైన చట్టపరమైన, న్యాయపరమైన చ్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి సంబందిత విషయాలపై విచారణ జరిపించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని కార్పోరేటర్ తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కాల్వ శ్రీధర్‌రెడ్డి, పాశం విఠల్‌రెడ్డి, కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, కండె రాజేందర్, చిగురింత శ్రీధర్, జెల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం పన్ను వసూళ్లే లక్ష్యం : జడ్‌సీ హేమంత్ బోరడ్




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్‌లో ఆస్తి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ బోరడే పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో సాధారణ పురోగతి నమోదవుతున్నదని వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జోన్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు, పన్ను విభాగం ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లతో జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే మంగళవార%శీ% జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు, ఆర్‌సీపురం సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు.అనంతరం జడ్‌సీ హేమంత్ బోర?డే మాట్లాడుతూ 2025-26 ఆర్థికక సంవత్సరానికి గాను రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధారణ కాగా ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు, పలు ఎన్నికలు , పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్లలో పురోగతి మందగించిందని, ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్‌సీ సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళ్లు ఆశాజనకంగా లేవని, సంబంధిత ఏఎంసీ లు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతం అయ్యేలా చూడాలని జడ్‌సీ హేమంత్ బోర?డే ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్తి పన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేశారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని, అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డ్ పేర్కొన్నారు. ఆస్తిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.

# కమ్యూనిటీ పోలీసింగ్ డేపై 11 ఆవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహించిన నార్త్ జోన్ పోలీసులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కమ్యూనిటీ కనెక్ట్ ప్రొగ్రామ్,పబ్లిక్ ఆవేర్‌నెస్ కార్యక్రమాల నిర్వహణకు నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ పర్యవేక్షణలో జోన్ పరిధిలోని 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో అవేర్‌నెస్ ప్రొగ్రామ్స్ నిర్వహించారు. ఈ ఆవేర్‌నెస్ కార్యక్రమాల్లో జోన్ అదనపు కమీషనర్, ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు,సిబ్బందితోపాటు పలువురు సభ్యులు,వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం డి.సి.పి. రాశ్మి పెరుమల్ బాటాలోని సెయింట్ అంథోనీస్ గర్ల్స్ హైస్కూల్‌లో ప్రత్యేకంగా మెంటల్ టెన్షన్, డ్రగ్ అబ్యూస్,బుల్లింగ్,సైబర్‌క్రైమ్,ఫిజికల్ సేఫ్టీలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోపాల పురంలోని అవినాష్ కాలేజీ ఆఫ్ కామర్స్, తుకారాంగేట్‌లోని అంబేద్కర్ నగర్‌లో, మారెడ్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మహంకాళిలోని సెయింట్ అంథోనీస్ గర్ల్స్ హైస్కూల్, వెస్లీ డిగ్రీ ,పి.జి. కాలేజీ, బే గంపేట్ మల్టీపర్‌పోస్ కమ్యూనిటీ హాల్,బోయిన్‌పల్లి కైట్స్ కాలేజీ, కార్ఖానా ప్రభుత్వ హైస్కూల్, తిరుమలగిరి మార్కెట్ యార్డు, బొల్లారం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఆవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహించి,వారిని తగిన అవగాహన కల్పించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# వనస్థలిపురం ఆటోసాయినగర్‌లో పర్యటించిన కార్పోరేటర్ కళ్లెం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆటోసాయినగర్ కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు ఉన్నాయంటు కాలనీ వాసులు కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో మంగళవారం కార్పోరేటర్ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో వర్షం కురిసిన ప్రతి సారీ భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగి వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తుందని, దుర్వాసన, దుర్గందంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీ వాసులు వాపోయారు. కాలనీలో సిసి రోడ్లు అస్తవ్యస్థంగా ఉన్నాయని, శానిటేషన్ సమస్యలు ఉన్నాయంటు కాలనీ వాసులు కార్పోరేటర్‌కు తెలిపారు. సమస్యలను స్వయంగా తెలుసుకున్న కార్పోరేటర్ కళ్లెం కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఇ హేమునాయక్, కాలనీ అధ్యక్షులు మాధవరెడ్డి, బిజెపి నాయకులు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు డాక్టర్ వేదగిరి రాంబాబు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వేదగిరి రాంబాబు చిరస్మరణీయుడని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు. తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో సింహ ప్రసాద్ సాహిత్య సమితి ఆధ్వర్యంలో మా కథలు , సింహ ప్రసాద్ రచించిన మనుగడ పుస్తకాల ఆవిష్కరణ సభ రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమణాచారి పాల్గొని డాక్టర్ వేదగిరి రాంబాబు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సీరియల్ రచయితగా అనేక కథలు, నవలలు, చరిత్ర, ఆధ్యాత్మిక గ్రంథాలు రాసిన రచయితగా పేరు ప్రఖ్యాతలు పొందారని తెలిపారు. ఆయన రచించిన రచనలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రముఖ రచయిత కవి విమర్శకులు విహారి మాట్లాడుతూ.. వేదగిరి రాంబాబు అనేకమంది యువ రచయితలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఆయన పేరుట సాహితివేత్తలకు పురస్కారాలను ప్రధానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పుల్ల రామాంజనేయులకు డాక్టర్ వేదగిరి రాంబాబు బాలసాహిత్య పురస్కారం, స్ఫూర్తి కందినవనం డాక్టర్ వేదగిరి రాంబాబు కథానిక పురస్కారాలను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖం సాహితివేత చిత్రకారుడు సుధామ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి గౌరవం తెచ్చిన హైదరాబాద్ షూటర్లు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తమిళ నాడులోని చెన్నై రైఫిల్ క్లబ్‌లో ఈనెల 11 నుండి 14 వరకు జరిగిన 16వ సౌత్‌జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో హైదరాబాద్ షూటర్లు తమ ప్రతిభతో మెరిసారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన తుమ్మలపల్లి అగస్త్య రెడ్డి బంగారు పతకాన్ని, వెన్న నవీన్‌కుమార్ స్కీట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుని రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ ఇద్దరు షూటర్లు హైదరాబాద్‌లోని చేతన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందారు. పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన షూటర్లు పాల్గొన్నారు. విజేతలకు అవార్డులను తమిళనాడు పోలీస్ కమిషనర్ టి.శంకర్ (ఐపీఎస్), తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డివిఎస్ రావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ రాజ్‌గోపాల్ తోడైమాన్, వైస్ ప్రెసిడెంట్ రవి, కార్యదర్శి రాజశేఖర్ పాండియన్ ప్రదానం చేశారు.

# బస్తి బాటలో పాల్గొన్న కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ వినాయక నగర్ కాలనీ ఫేస్ టు లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బస్తి బాట కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ లోడు, లో వోల్టేజ్, స్ట్రీట్ లైట్ ల ప్రాబ్లం 20 అంశాలను కాల్ మీ సంక్షేమ సంఘ సభ్యులతో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఇది శాఖ అధికారులు ప్రజలతో సమన్వయం చేసుకొని సమస్యలను తక్షణం పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మీరాజుద్దీన్ ఖాద్రి, లైన్మెన్ యాదయ్య, జేఎల్ఎం దినేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు రుక్మారెడ్డి, ప్రవీణ్ గౌడ్, రవితేజ, మల్లికార్జున, మురళీధర్ రెడ్డి, సంజీవరెడ్డి, రామ్ రెడ్డి, యాదయ్య, పద్మారావు, వెంకటరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధే నా ధ్యేయం : కార్పొరేటర్ శ్రవణ్

## బలరాంనగర్‌లో యుజీడి, సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ సమగ్రాభివృద్ధే తన ధ్యేయమని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. మంగళ వారం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని బలరాంనగర్ లోరూ 10 లక్షల అంచ నా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్ పనులను ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో దశలవారీగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నానని చెప్పారు. కొంత మంది అధికారుల నిర్లక్ష్యం, ప్రణాళిక లోపం వల్ల నిధులు శాంక్షన్ అయినప్పటికీ సకాలంలో పనులు చేపట్టని కారణంగా ఆ బడ్జెట్ వృధా అవుతుందని వాపోయారు. అధికారులు బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. **రోడ్లపై గుంతలు పూడ్చిన కార్పొరేటర్ శ్రవణ్...!** గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్ నుంచి ఏవోసి సెంటర్ కు వెళ్ళే దారి పెద్ద పెద్ద గుంతలు పడి అధ్వాన్నంగా మారింది. దీంతో ఈ రోడ్డుపైన వెళుతున్న పలువురు వాహన దారులు వేగం అదుపు తప్పి కింద పడి పోయి గాయాల పాలవుతున్నా పట్టించు కునే నాధుడే లేడు. దీంతో ఈ సమాచారం అందుకున్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మంగళవారం వెంటనే తన డివిజన్ లో ఉన్న బీటీ రెడీ మిక్స్ బండిని పిలిపించి, రోడ్డుపై గుంతలను పూడ్చారు. మరిన్ని బీటీ బండ్లు ఇక్కడికి పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నవీన్, రమేష్, కాలనీ వాసులు హిమ వంత్, రఘువీర్ సింగ్, వెంకటేష్, గోపాల్ సింగ్, ప్రశాంత్, రాము, సౌభాగ్యలక్ష్మీ, అమ్ములు, సుబ్బారావు, విజయేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ నిశ్శబ్దం - కార్యకర్తల్లో తీవ్ర నిరాశ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం సాగిస్తున్న తరుణంలో, బీజేపీ మాత్రం ఇప్పటికీ తమ అభ్యర్థి పేరును ప్రకటించకపోవడంతో కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఇక ప్రజల్లో కూడా "బీజేపీ నుంచి మంచి అభ్యర్థికి అవకాశం వస్తుందేమో" అనే అంచనాలు ఉండగా, పార్టీ అధిష్ఠానం నుండి ఎటువంటి స్పష్టత రాకపోవడం నిరాశకు దారి తీసింది. "పోటీలో బీజేపీ ఉంటుందా?" అనే సందేహాలు కూడా ప్రజల్లో వెల్లివిరుస్తున్నాయి. గత మూడు నుంచి నాలుగు రోజులుగా బీజేపీ అభ్యర్థుల జాబితాలో ముగ్గురు పేర్లు ఉన్నాయనే వార్తలు వెలువడినప్పటికీ, పార్టీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. దీనిపై స్థానిక నేతలు కూడా సైలెంట్‌గా ఉండటంతో, "పార్టీ ఈ ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకోవడం లేదా?" అన్న అనుమానాలు కార్యకర్తల్లో చర్చనీయాంశమయ్యాయి. ఇక కాంగ్రెస్ పార్టీ మాత్రం మంత్రుల నేతృత్వంలో బలమైన ప్రచారం సాగిస్తోంది. బూత్ స్థాయి సమావేశాలు, డోర్ టు డోర్ ప్రచారాలతో ఓటర్లను ఆకర్షిస్తోంది. మరోవైపు, బీఆర్ఎస్ తరపున కేటీఆర్ బృందం చురుకుగా కదులుతోంది. జూబ్లీహిల్స్‌లో ఎలా అయినా స్థానం దక్కించుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. అయితే, బీజేపీ తరపున ఇప్పటివరకు ఎటువంటి చలనం కనిపించకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, బీజేపీ ఒక బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపితే, ఈ ఎన్నికలు త్రిముఖ పోటీగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, కాంగ్రెస్ %-% బీఆర్ఎస్ మధ్య పోటీ వేడెక్కుతుండగా, బీజేపీ నిర్ణయం కోసం అందరి చూపులు పార్టీ అధిష్ఠానంపైనే నిలిచాయి.

# ఖచ్చితమైన ఆయుర్వేద చికిత్స కోసం అపోలో ఆయుర్వేద్ తెలంగాణలో ప్రవేశం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ ఆయుర్వేద చికిత్సలో ఖచ్చిత త్వం, సమగ్రతను అందించేందుకు అపోలో ఆయుర్వైద్ హాస్పిటల్స్ తెలంగాణలోకి ప్రవేశించింది. భార తదేశ ంలోనే అతిపెద్ద రికవరీ హాస్పి టల్స్ చైన్ ఎంపి సువిటాస్‌తో కుదుర్చుకున్నట్లు కంపెనీ మంగళవారం ప్రకటిం చింది. హైదరాబాద్, సోమాజి గూడలో ప్రారంభమైన ఆయుర్వైద్ హెచ్‌సిఏహెచ్ సెంటర్ ఫర్ ప్రెసిషన్ ఆయుర్వేద %d% ఇంటిగ్రేటివ్ మెడిసిన్" కేంద్రం ముఖ్యంగా ఇంటిగ్రేటివ్ న్యూరో రిహాబిలిటేటివ్ కేర్‌లో నిపుణత చూపిస్తుంది. సంక్లిష్ట, దీర్ఘకాలిక, క్షీణించిన అనారోగ్యాలతో బాధపడే రోగులకు సమగ్ర రీహాబిలిటేషన్, రికవరీ సేవలు అందిస్తుంది. ప్రత్యేక సేవలు ఈ మల్టీడిసిప్లినరీ సెంటర్ ఈ కింది సమస్యలపై దృష్టి పెడుతుంది: నాడీ సంబంధిత రుగ్మతలు: తీవ్రమెదడు గాయాలు, స్ట్రోక్, మోటార్-న్యూరాన్ వ్యాధులు. ఎముకల సంబంధిత రుగ్మతలు: మోకీలు, తుంటి మార్పిడి శస్త్రచికిత్స అనంతరం రీహాబిలిటేషన్. దీర్ఘకాలిక సమస్యలు: గుండె, శ్వాసకోశ, మూత్రపిండాల పనితీరు తగ్గడం, నయంకాని గాయాలు, బెడ్-సోర్లు. ప్రత్యేక విభాగాలు: పిల్లలలో ఎదుగుదల లోపాలు, వృద్ధాప్య సంరక్షణ. జీవక్రియ, ఆర్థో-న్యూరో, గైనకాలజీ, శ్వాసకోశ, మానసిక ఆరోగ్యం వంటి వైద్య విభాగాల్లో ఆయుర్వేద చికిత్సలు అందుబాటులో ఉంటాయి. పైల్స్, ఫిస్టులా వంటి అనోరెక్టల్ సమస్యలు, డయాబెటిక్ ఫుట్ వంటి గాయాల కోసం ప్రత్యేక ఆయుర్వేద పారా-సర్జికల్ ప్రక్రియలు కూడా ఉన్నాయి.

# డైసెల్ ల్యాబొరేటరీస్‌ను సందర్శించిన గీతం విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అనుభవపూర్వక అభ్యాసం, పరిశ్రమ సందర్శన కార్యక్రమాలలో భాగంగా, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్ పీ) ఎం.ఫార్మా, పరిశోధక విద్యార్థులు ప్రముఖ పరిశోధన ఆధారిత ఔషధ సంస్థ డైసెల్ లాబొరేటరీస్ ను సందర్శించారు. డైసెల్ చిరల్ టెక్నాలజీస్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్ తల్లూరి గీతం విద్యార్థులను స్వాగతించగా, అధ్యాపకులు డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియా సింగ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్శనలో భాగంగా, విద్యార్థులు క్రోమాటోగ్రఫీ, స్పెక్ట్రోస్కోపీ, సూపర్ క్రిటికల్ ఫ్లూయిడ్ క్రోమాటోగ్రఫీ యూనిట్లతో సహా వివిధ విశ్లేషణాత్మక విభాగాలను పర్యటించారు. పరిశ్రమ నిపుణులు వారికి డేటా సమగ్రత, సిస్టమ్ అనుకూలత, నాణ్యత నిర్వహణ వ్యవస్థల గురించి వివరించారు. పారిశ్రామిక ప్రమాణాలు, ఉత్తమ పద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణ, నాణ్యత నియంత్రణ, నియంత్రణలపై విద్యార్థులు లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు. ఈ సందర్శన తరగతి గది అభ్యాసాన్ని వాస్తవ-ప్రపంచ అనువర్త నాలతో అనుసంధానించడమే గాక గీతం యొక్క ఫలిత-ఆధారిత విద్య (ఓబీఈ) ఫ్రేమ్ వర్క్ తో అనుసంధానించి, పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేసింది. ఇంత మంచి పర్యటనను ఏర్పాటు చేసినందుకు స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శివకుమార్, అధ్యాపకులు డాక్టర్ బి.దుర్గాప్రసాద్, డాక్టర్ పి.ప్రతీక్, డాక్టర్ సి.బప్పాదిత్య, డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ లకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీకృష్ణ నగర్ ఏ-బ్లాక్‌లో బీఆర్ఎస్ ప్రచారం

**అందరి బలమే విజయానికి శ్రీకారం అంటూ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ వినతి**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ నగర్ ఏ-బ్లాక్ లో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం



నిర్వహించారు. మీ అందరి బలమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి శ్రీకారం అని, మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మీ గెలుపులో మేము కూడా భాగస్వామ్యం అవుతామని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ ప్రచారంలో పాల్గొన్నారు. అంతకుముందు స్థానిక ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజుకుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ నర్సింగ్ దాస్, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో నైతిక హ్యాకింగ్‌పై నైపుణ్య శిక్షణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లోని కృత్రిమ మేధస్సు-డైటా సైన్స్ (ఏఐ-డీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 15వ తేదీ వరకు నైతిక హ్యాకింగ్ పై సాంకేతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గీతంలోని శిక్షణ, యోగ్యతాభివృద్ధి విభాగం ప్రోత్సాహంతో, న్యూఢిల్లీలోని ఎడ్యు స్కిల్స్ సౌజన్యంతో, ఏఐ%d%డీఎస్ విద్యార్థి విభాగం హ్యాక్ ఆఫ్స్ క్లబ్ సహకారంతో దీనిని నిర్వహిస్తున్నారు. కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ రామశాస్త్రి వేదుల పర్యవేక్షణలో, ఏఐ%d%డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వి. శిరీష నిర్వహణలో డాక్టర్ టి. శశివర్ధన్ ఈ మూడు రోజుల కార్యశాలను సమన్వయం చేస్తున్నారు. ఆచరణాత్మక నైపుణ్యాలు, సైబర్ భద్రత, నైతిక హ్యాకింగ్ పద్ధతులపై విద్యార్థులకు లోతైన అవగాహన కల్పించి, వారిని సన్నద్ధం చేసే లక్ష్యంతో దీనిని నిర్వహిస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రెండో రోజు 10 మంది నామినేషన్ దాఖలు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నామినేషన్ల రెండవ రోజు కూడా పోటీ ఉత్సాహంగా కొనసాగింది. ఈరోజు మరో పది మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇప్పటివరకు మొత్తం 20 మంది అభ్యర్థులు 21 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

**రెండవ రోజు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు:**

బింగి రాములు – స్వతంత్రుడు
కందాడి మణిపాల్ రెడ్డి – స్వతంత్రుడు
మచ్చర్ల వెంకట్ రెడ్డి – పాట పార్టీ
గౌంటి శ్రీకాంత్ – స్వతంత్రుడు
మూల్యా సంజీవులు – స్వతంత్రుడు
మహ్మద్ మసూర్ అలీ – అన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
పానుగోతు లాలా సింగ్ – స్వతంత్రుడు
జాజుల భాస్కర్ – శ్రమజీవి పార్టీ
పబ్బతి శ్రీకృష్ణ – స్వతంత్రుడు
లంటూ చంద్రశేఖర్ – ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ

ఎన్నికల అధికారులు తెలిపారు రాబోయే రోజుల్లో మరికొంతమంది అభ్యర్థులు కూడా తమ నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది.

# పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్

## కార్పొరేటర్లతో కలిసి మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో రూ.1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,హమీద్ పటేల్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ%% మైనారిటీ ప్రజల సౌకర్యార్థం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సిఎమ్ రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని, అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారని తెలిపారు. లక్షలు పెట్టి ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌ను ఆశ్రయించకుండా అతి తక్కువ ఖర్చుతో పేద మధ్య తరగతి,మైనారిటీ ప్రజలు శుభకార్యాలు చేసుకునేందుకు ఉపయోగపడుతుని అన్నారు.నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "వన్స్ అపాన్ ఏ టైమ్ బై క్యాండీమన్"ను పరిచయం చేసిన ఐటీసీ క్యాండీమన్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉల్లాసవంతమైన స్ఫూర్తి, ఆకర్షణీయమైన రుచులు, చిలిపి ఆకర్షణ కోసం ప్రసిద్ధి చెందిన మిఠాయి బ్రాండ్ ఐటీసీ క్యాండీమన్ పిల్లల కోసం ఒక విలక్షణమైన కార్యక్రమం 'వన్స్ అపాన్ ఏ టైమ్ బై క్యాండీమన్‌ను' ప్రారంభించింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ హెడ్ అనుజ్ బన్సల్ మాట్లాడుతూ ఈ వినూత్నమైన ప్లాట్ ఫాంతో ఐటీసీ క్యాండీమన్ లీనమయ్యే, పిల్లలే ప్రధానంగా ఉండే బ్రాండ్ అనుభవాలను భారతదేశంలో ఏర్పాటు చేసే లక్ష్యాన్ని కలిగి ఉందన్నారు. నేటి వేగవంతమైన, డిజిటల్ సాంకేతికతకు ప్రాధాన్యత గల ప్రపంచంలో, తల్లిదండ్రులు తమ పిల్లలు పాల్గొనేలా చేసే ప్రధానమైన మార్గాలను కనుగొనడంలో తరచుగా సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ కార్యక్రమంతో, ఈ బ్రాండ్ డిజిటల్ ఆవిష్కరణతో సృజనాత్మకతను మిశ్రమం చేస్తూ తల్లిదండ్రులు, పిల్లల మధ్య శక్తివంతమైన అనుబంధాన్ని నిర్మించే లక్ష్యాన్ని కలిగి ఉందని చెప్పారు.'వన్స్ అపాన్ ఏ టైమ్ బై క్యాండీమన్', తమ పిల్లల పేరు, ఫోటో కలిగిన వ్యక్తిగత కథల పుస్తకం తయారు చేయడానికి, ఆనందకరంగా చిత్రీకరించబడిన కథల్లో ప్రధానమైన పాత్రను పోషించే వ్యక్తిగత అవసరాలను నెరవేర్చే కథల పుస్తకాలను రూపొందించడానికి తల్లిదండ్రులకు అవకాశం ఇస్తోందన్నారు. క్యాండీమన్ క్లబ్ వెబ్ సైట్ ద్వారా ప్రతి ఒక్కరికి ఇది అందుబాటులో ఉంటుందని, ప్రియమైన చిలిపిదనం, పురాణ సాహసాలతో ఉన్న ముందుగా ప్రణాళిక చేయబడిన కథల నుండి తల్లిదండ్రులు ఎంచుకోవచ్చు అన్నారు. కేవలం కొన్ని క్లిక్స్ ద్వారా పిల్లల పేరు, ఫోటో కథలోకి సహజంగా కలిసిపోతాయని, వారిని పుస్తకంలోని కథానాయకునిగా మార్చి, ప్రతి పేజీలో వారు లీనమయ్యేలా చేస్తాయన్నారు."వన్స్ అపాన్ ఏ టైమ్ బై క్యాండీమన్' తో, పిల్లలకు ఊహా శక్తిని కలిగించడం, కథల పుస్తకాలను చదవడం అనేది ఒక ఉత్తేజకరమైన, ఇంటరాక్టివ్ అనుభవంగా మార్చడమే మా లక్ష్యం అన్నారు. పిల్లలు తరచుగా ఇతరులు హీరోగా నటించడం చూస్తారు కానీ ఈసారి అందరి దృష్టి వారిపై ఉంటుంది. వారి చిన్న సాహసాలే కథ అంతటా ఉంటాయని, తమ సొంత కథలో తామే హీరోలుగా పిల్లలు చూసుకోవడం ద్వారా, జీవితాంతం కథలు చెప్పడంలో వారికి ఆసక్తిని కలిగిస్తూనే శాశ్వతమైన జ్ఞాపకాలను కూడా మనం సృష్టించాలని మేము ఆశిస్తున్నామన్నారు. ఈ ప్లాట్ ఫాం యూజర్‌లకు అనుకూలమైనది, సురక్షితమైనది, చదివే సమయం మర్చిపోలేని కుటుంబ సమయంగా మార్చే సహజమైన అనుభవాన్ని అందిస్తుందని తెలిపారు.

# పక్కదారి పడుతున్న లిడ్ క్యాప్ భూములను అడ్డుకోవాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాదిగల అభివృద్ధిలో భాగంగా చర్మ పరిశ్రమ స్థాపన కోసం కేటాయించిన భూముల ఆక్రమణను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మాదిగ ఇంటలెక్చువల్ ఫోరం , చర్మకారుల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఫోరం గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ సి.కాసిం, ప్రెసిడెంట్ డాక్టర్ ఆరేపల్లి రాజేందర్ లు ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా మాదిగల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన లిడ్ క్యాప్ కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో 625 ఎకరాలు ఉన్నాయని అన్నారు. ఒక గచ్చిబౌలిలోనే 43 ఎకరాలు కేటాయించగా నేడు వాటిని పాలకులు పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 213 ద్వారా యూనిట్ మాల్ కొరకు ఐదెకరాలు, పెట్రోల్ బంక్ కొరకు 3.5 ఎకరాలు కేటాయింపులు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ విషయంపై ఆరు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ని కలిసి వివరించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరములు గడిచిన లిడ్ క్యాప్ కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. లిడ్ క్యాప్ కు ఎండిగా ఉన్న శ్రీనివాస్ నాయక్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. లెదర్




ఇండస్ట్రీని అభివృద్ధి చేయాలని కోరారు. కార్పొరేషన్ కు బడ్జెట్ ను కేటాయించి, భూములు పక్కదారి పట్టకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా లిటికాప్ భూముల ఆక్రమణల పై పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సమావేశంలో అడ్వైజర్ పల్లెర్ల వీరస్వామి, సామర్ల కిరణ్, వైస్ ప్రెసిడెంట్ జై నర్సింగరావు, ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, సెక్రెటరీ ఎం నర్సింగరావు , జాన్ దర్శనం తదితరులు పాల్గొన్నారు

## సి.సి.ఎస్.-ఉమెన్ సేఫ్ట్ వింగ్ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న నగర క్రైమ్స్ అదనపు సి.పి. ఎం. శ్రీనివాస్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర అదనపు పోలీస్ కమీషనర్ ( క్రైమ్స్) ఎం.శ్రీనివాస్ ఆధ్యక్షతన సెంట్రల్ క్రైమ్స్ స్టేషన్,సైబర్ క్రైమ్స్,ఉమెన్ సేఫ్ట్ వింగ్‌లకు చెందిన అధికారులతో ప్రత్యేకంగా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో ప్రధానంగా టీమ్స్ ఆఫ్ సిసిఎస్, టీమ్ 1నుంచి 10వ టీమ్,సాహితీ కేసు టీమ్,స్పెషల్ ఇన్‌వెస్టిగేషన్ టీమ్ (సిట్),సైబర్ క్రైమ్స్ అండ్ ఉమెన్ సేఫ్ట్ వింగ్,షీ టీమ్(07) ఉమెన్ పోలీస్ స్టేషన్,క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్‌ల పనితీరుపై ప్రత్యేకంగా అదనపు కమీషనర్ చర్చించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్స్ డి.సి.పి. డి. కవిత, డి.సి.పి. డా. లావణ్య, జాయింట్ డైరెక్టర్ డా. ఎన్. వెంకన్న,అడ్మిన్ సిసిఎస్ ఏ.సి.పి., ఏ.సి.పి.లు, సి.సి.ఎస్., సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్లు,ఉమెన్ పోలీస స్టేషన్,సిబ్బంది,ఫింగర్ ప్రింట్ అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామాటిపుర పీఎస్‌లో మిస్సింగ్ కేసు నమోదు



## పోలీసుల తనిఖీలో మృతదేహం లభ్యం

చార్మినార్, మేజర్ న్యూస్:కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన మిస్సింగ్ కేసు విచారణలో పురోగతి లభించింది. మిస్సింగ్ కు గురైన వ్యక్తి మృతదేహం లభించింది. వివరాలలోకి వెళ్లితే కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉస్మాన్ బాగ్ ఉండ్టే మొహమ్మద్ ఫరాన్ హుస్సేన్ (25 ఏళ్లు) ఇంటినుంచి వెళ్లి తప్పిపోయాడని ఆయన సోదరుడైన మొహమ్మద్ ఇర్ఫాన్ కామాటిపుర పోలీసులకు ఫిర్మాదు చేశాడు. మొహమ్మద్ ఫరాన్ హుస్సేన్ తన ఇంటి యజమాని అయిన షేక్ హుస్సేన్ గోరుతో కలిసి ఇంటినుంచి వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఆ తరువాత వారిద్దరితో షేక్ హుస్సేన్ గోరు సోదరుడైన షేక్ అక్రమ్ గోరు వారితో చేరాడు. వారు ఖదీర్ పియా దర్గాలో మద్యం కొనుగోలు చేసి తాగడం ప్రారంభించారు. తరువాత మొహమ్మద్ ఫరాన్ ఊగడం ప్రారంభించి ప్రమాదవశాత్తు మూసీ నదిలో మునిగిపోవడాన్ని హుస్సేన్ గోరు తన మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేశాడు. ఇదిలావుంటే మొహమ్మద్ ఫరాన్ హుస్సేన్ ఆచూకి కోసం ఆతని సోటదరుడు కామాటిపుర పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి ముసి నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు సుమారు 1050 గంటల ప్రాంతంలో ఖదీర్ పియా దర్గా సమీపంలో ఒక మృతదేహం లభించింది. ఆ మృతదేహాన్ని మొహమ్మద్ ఫరాన్‌గా గుర్తించారు. ఇదిలావుంటే షేక్ హుస్సేన్ గోరు, షేక్ అక్రమ్ గోరు ఇరువు కామాటిపుర రౌడీ షీటర్లు. అయితే ఈ కేసులో ఎవరిపైనా అనుమానం కలిగేలా విచారణలో తేలలేదని పోలీసులు వెల్లడించారు.

# యువరైతు ఆత్మహత్యాయత్నం

## తన భూమికి హద్దులు ఏర్పాటుకు రూ.6 లక్షలు డిమాండ్ చేసిన అధికారులు





దుండిగల్ మేజర్ న్యూస్ : రెవెన్యూ అధికారులు అడిగిన లంచం ఇవ్వలేక మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు ఓ యువ రైతు.
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, దుండిగల్ గండిమైసమ్మ ఎమ్మార్వో కార్యాలయం ముందు గాగిల్లాపూర్ తండాకు చెందిన యువ రైతు సిద్దూ (27) తన భూమిపత్రాలు పట్టుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. తన భూమిని ఓ బడానిర్మాణ సంస్థకు కట్టబెట్టేందుకు రెవెన్యూ అధికారుల యత్నిస్తున్నారని ఆరోపించారు.రైతు అమాయకత్వాన్ని అదునుగా భావించిన అధికారులు లంచం డిమాండ్ చేశాడు. తన భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగితే 6లక్షలు డిమాండ్ చేశారని తెలిపారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతును వారించి ఎమ్మార్వో ఆఫీస్‌లో ఘటనపై ఆరా తీశారు.ఆందోళనను విరమింప చేసిన పోలీసులులి
బాధితుడి సమస్యను పోలీసులు తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి రెండు సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. త్వరలోనే పాస్ బుక్ లు అందజేస్తామంటూ హామీ ఇచ్చారు. దీంతో గత రెండు సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది.

# అక్రమ ఆయుధాలు స్వాధీనం



సనత్ నగర్,మేజర్ న్యూస్:ఓ వ్యక్తి వద్ద నుంచి అక్రమ ఆయుధాలను సనత్ నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం మూసాపేటకు చెందిన చంద్రకాంత్ (45) అనే వ్యక్తి కత్తి,తుపాకీలను తన వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా ఉంచుకున్నట్లు ఆరోపణలున్నాయి.వాటితో అమాయకులను బెదిరించినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది.ఈ నేపథ్యంలో చంద్రకాంత్ నివాసంలో సనత్ నగర్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.అక్రమంగా ఉంచుకున్న ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.నిందితుడు అనారోగ్యంతో ఉండడంతో అతనికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు.

# సనాతన ధర్మమే భారత దేశాన్ని కాపాడుతుంది

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సనాతన ధర్మమే భారత దేశాన్ని కాపాడుతుందని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. భక్తి రసధార పేరుతో నేరేడ్ మెట్ ఆర్ కే పురం హనుమాన్ దేవా లయంలో పరం పూజ్యపాద్ శ్రీ భక్తి విక్రం దామోదర్ గోస్వామి మహారాజ్ జి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని వదల వద్దని సూచించారు. ఒకప్పు డు భారత్ విశ్వగురు అని, మళ్ళీ ఆ స్థానం కోసం మన ప్రయత్నం కొనసాగుతుందన్నా రు. ప్రపంచంలో వివిధ దేశాల్లో ఏం జరుగుతుందో మనం చూస్తున్నాం. ఎలా విధ్వంసం అవుతున్నాయో చూస్తు న్నామ న్నారు. మన ధర్మ రక్షణ కోసం మీలాంటి వారు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. మా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, నేరేడ్ మెట్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు

# 1 కోటి 45 లక్షలతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదా పూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ.1 కోటి 45 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు వరద నీటి కాలువ నిర్మాణం పనులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షే మం శేరిలింగంపల్లి నియోజ కవర్గం కాలనీ ల అభివృద్ధే ధ్యేయం గా ముందుకు సాగుతు న్నామని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగ ంపల్లి నియోజ కవర్గం అభివృద్ధి కై గతంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నా మని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్య కర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఎసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ, బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ నెలలో మూడు రోజుల పాటు హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించాలని, అన్ని జిల్లాల్లో యువజన సంఘాన్ని బలోపేతం చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, యుగంధర్,చేపూరి కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యం

## ఇంచార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు



కొంపల్లి మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణులు కృషి చేయాలనీ ఇంచార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు సూచించారు. మంగళవారం ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జ్ కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ డివిజన్ ఏడు బూతుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరావు, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు పాల్గొని నాయకులకు కార్యకర్తలతో చర్చించారు. జూబ్లీహిల్స్ నియో జకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని భారీ మెజా ర్టీతో గెలిపించాలని స్థానిక నాయకు లకు కార్యకర్తలకు సూచనలు సలహాలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ సెక్రెటరీ షరీఫ్ భాయ్, అజీమ్ భాయ్, కారి సాబ్, 119 డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు న్యాయం కావాలి!!



నిరుద్యోగ విద్యార్థులతో గ్రూప్1 సమస్యపై విద్యార్థులకు న్యాయం కోసం తెలంగాణ జాగృతి కవిత చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీకి వచ్చారు. కోర్టులు ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె కోరారు. కవిత రాకతో లైబ్రరీ వద్ద స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది
: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : టేకుమట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ లోని మిత్ర మినీ హాల్ లో ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. వివిధ రంగలలో స్థిరపడి వారితో పాటు విశ్రాంత జీవనం గడుపుతున్న సుమారు వంద మంది పైగా పాల్గొని టేకుమట్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రొఫెసర్ ఉప్పు సత్తయ్య ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ప్రాధాన్యత ప్రతి వారూ నేటి తరానికి తెలిపి సమాజానికి మంచి పౌరులను అందించాలని పేర్కొన్నారు . క్రమ శిక్షణ అంకిత భావం ఉంటే లక్ష్యాలు సాధిం చవచ్చునని తెలిపారు . కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స లర్ ప్రొఫెసర్ వెంకట రత్నం, యువ కళా వాహిని ఉపాధ్యక్షుడు ఏంఏ హమీద్ , ముత్తయ్య , వెంకటేశ్వర్లు, దుర్గం వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

# సంఘీభావం..!!



బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18న జరిగే తెలంగాణ బంద్ కు సంఘీభావం తెలపాలని కోరుతూ సిపీయం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కల్సారు బీసీ నేతలు. రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. జాన్ వేస్లీ బీసీ నేతలను స్వాగతించారు.:
ముషీరాబాద్ మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే

- ఏఐసీసి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్
- వారు ఓట్ చోర్‌కు పాల్పడుతు మాపై బురదజల్లుతున్న బీఆర్ఎస్,బీజేపికి లోపాయికార ఒప్పందం ఉంది - మంత్రి పొన్నం ప్రభాకర్
- జూబ్లీహిల్స్ అభివృద్ధికి తొమ్మిది కోట్లు ఖర్చు చేశాము - మంత్రి వివేక్ వెంకటస్వామి
- కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి విష ప్రచారం చేస్తున్నారు - -నవీన్ యాదవ్
- 100 మందితో బీఆర్ఎస్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరిక




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి తమ పదవులను చివరకు ప్రాణాలను సైతం త్యాగం చేస్తు భారతదేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడు పాటుపడుతున్న పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని ఏఐసీసి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పార్టీ నేతలు, బూత్ కమిటీ సభ్యులకు గుర్తు చేశారు. ఎర్రగడ్డలో మంగళవారం నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ ఇంటికే పరిమితవతున్న మహిళలను బలోపేతం చేయాలన్న మన నాయకురాలు సోనియా గాంధీ ఆశయం మేరకు ప్రతీ సంక్షేమ పథకం అమలులో మహిళల పాత్ర ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. అలాగే ఉచిత కరెంటు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, బీజేపి పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అమలు చేయని మహిళలకు ఉచిత బస్సు ప్రాయాణ సౌకర్యం కల్పించడం లాంటి అనేక సంక్షేమ పథకాలకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ విషయాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో హస్తం గుర్తు విజయానికి ప్రతీ వక్కరు కృషి చేయాలని సూచించారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ మట్లాడుతూ ....** ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై సహించలేక బీఆర్ఎస్ నాయకలు కేటీఆర్, హరీష్ రావు అసత్యప్రచారం చేస్తున్నారు. ఓట్ చోర్‌ను గుర్తించి కొంత కాలంగా పోరాటం చేస్తు ప్రజలను చైతన్యపరచడం లాంటి కార్యక్రమాలు చేస్తుంది మా నాయకులు రాహుల్ గాంధీ. వారు ఓట్ల చోరికి పాల్పడుతూ మా పై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ బీజేపి పార్టీలకు లోపాయికార ఒప్పందం ఉంది. నవీన్ యాదవ్‌కు టికెట్ కేటాయించడంతోనే మా ఓటమి తప్పదని బీఆర్ఎస్ పార్టీ సానుబూతి ట్రిక్‌ను ప్రయోగించడం ప్రజలు గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది ఇందులో ఏ సందేహం లేదని ఆశా భావం వ్యక్తం చేశారు.

**మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ...** గతంలో ఎన్నడూ లేని విదంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి పనులు సైతం ప్రారంభించాము. తొమ్మిది కోట్ల అభివృద్ధి పనులు పూర్తి కావడంతో అక్కడి ప్రజలు ఇంత కాలానికి మా సమస్య తీరిందని హర్షం వ్యక్తం చేస్తు కాంగ్రెస్ పార్టీకి మేమంతా అండగా ఉంటామని స్వతంత్రంగా ముందుకు రావడం ప్రజలకు మా పై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తుంది. జూబ్లీహిల్స్ అనే కాకుండా కష్టాల్లో ప్రజలకు అండగా ఉంటున్న నవీన్ యాదవ్ లాంటి నాయకులు ఇక్కడ అవసరముందని గుర్తు చేస్తు ఆయనకు అండగా ఉండి ఎన్నికల్లో అత్యంత మేజార్టీతో విజయం సాధించే విధంగా కృషి చేయాలని బూత్ కమిటీ సభ్యులు సూచించారు.

**నవీన్ యాదవ్ మాట్లాడుతూ ...** అవసరమున్న తీరు మాట్లాడే బీఆర్ఎస్ నాయకున్ని కాదని నేను ఎన్నికలలో గెలిచినా ఓడినా గత 20 యేండ్లకు పైగా కేవలం ప్రజా సంక్షేమం కోసమే పాటు పడి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నియోజకవర్గం ప్రజలకు ఏ అవసరమొచ్చినా తానున్నానంటు ముందుకు వచ్చి అండగా ఉండే నాయకులు బీఆర్ఎస్‌లో లేరని కేవలం కాంగ్రెస్ కార్యకర్తపై, సామాన్య ప్రజలపై అక్రమ కేసులు బనాయించడం అనవాహితాగా మారందని ఎద్దేవ చేశారు. నా పై సంపూర్ణ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించిన మేరకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గేతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తు తనను గెలిపించాల్సిన బాధ్యత బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలపై ఉందని, విజయం కోసం పట్టువీడని విక్కమార్కుల్లా అందరూ కృషి చేయాలని సూచించారు. ఆడరాక పాదగజ్జులు అన్న చెందంగా గెలువలేక బీఆర్ఎస్ పార్టీ నాయకలు మనపై విషప్రచారాం చేస్తున్నారు. వారిని పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి అత్యధిక మెజార్టీ సాధించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని బూత్ స్థాయి నేతలకు సూచించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేత నాను 100 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ చైర్మెన్లు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష్యులు వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రచారం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజారిటీ తో గెలిపించా లని మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శ్రీనగర్ కాలనీ పోలింగ్ బూత్ 303 నుండి 310 లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ నియోజక వర్గం అభివృద్ధి పథంలో కొనసాగుతుం ద న్నారు. ఈ ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ మన్నె కవిత గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, బూత్ ఇన్‌చార్జ్ లు, మల్కాజిగిరి కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ ఏ.కే.మురుగేష్,బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, మహ్మద్ ఉస్మాన్,అమీనుద్దీన్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, మండలి చిన్నయాదవ్, గౌలీకర్ దినేష్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర బంద్‌కు యాదవ సంఘాల సంపూర్ణ మద్దతు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టే కు నిరసనగా బీసీ జేఏసీ ఈ నెల 18న పిలుపునిచ్చిన "రాష్ట్ర బంద్"కు పలు యాదవ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ లో కులాలు, సంఘాలు, రాజకీయ పార్టీలకతీతంగా బీసీలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు తెలంగాణ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.మహేందర్ యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుతా యాదవ్, యాదవ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నోముల సైదులు యాదవ్ తదితరులు సంయుక్త ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే అన్యాయం, అవమానకరం, ఇది బీసీల నోటికాడి మద్దును లాక్కోవడమేనని అభిప్రాయపడ్డారు. "రాష్ట్ర బంద్" బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులకు చెంపపెట్టుగా మారనుందని తెలిపారు. బీసీ జేఏసీ నిరసన కార్యక్రమాలకు సంఘీభావంగా యాదవ సంఘాలు పాల్గొంటాయని స్పష్టం చేశారు.

## బాణాసంచా దుకాణదారులు నిబంధనలు పాటించాలి

**నారాయణగూడ ఇన్స్పెక్టర్ ఎం. సైదేశ్వర్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసేవారు పోలీస్ వారి నిబంధనలను తప్పకుండా పాటించాలని నారాయణగూడ ఇన్స్పెక్టర్ ఎం. సైదేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన స్టేషన్లో మాట్లాడుతూ.. దుకాణదారులు అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ పరికరాలు, రెండు డ్రమ్ముల్లో నీరు, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి మేరకు మాత్రమే దుకాణాలు, గోదాముల్లో బాణసంచాను నిల్వ ఉంచుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమించి అధిక మొత్తములో నిలువ ఉంచితే దాడులు తప్పవని హెచ్చరించారు. స్టాకు మొత్తం స్వాధీనం చేసుకోవడంతో పాటు నిర్వాహకులపై చట్ట ప్రకారం కేసులు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## వినియోగదారుల భద్రతకు పెద్దపీట వేయాలి

**-సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు**



సనత్ నగర్,మేజర్ న్యూస్:దీపావళికి టపాసులను విక్రయించే వ్యాపారులు తమ వ్యాపార కేంద్రాల వద్ద వినియోగదారుల భద్రతకు పెద్దపీట వేయాలని సనత్ నగర్ సీఐ శ్రీనివాసులు స్పష్టం చేశారు.పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో పోలీసు స్టేషన్ పరిధిలో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న స్థలాలను పరిశీలించారు.అక్కడ భద్రత ప్రమాణాలకు ఇస్తున్న ప్రాధాన్యం పరీక్షించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండగని అన్నారు.చిన్నాపెద్దా ఇంటిల్లిపాది కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. ముఖ్యంగా టపాసులను ఎంతో సంబరంగా కాలుస్తారన్నారు.అయితే వాటిని కొనుగోలు చేయడానికి విక్రయ కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలివస్తారన్నారు.ముఖ్యంగా సనత్ నగర్ పారిశ్రామికవాడ సమీపంలో పెద్ద ఎత్తున విక్రయ కేంద్రాలను ప్రతి ఏటా ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు.కాబట్టి కేవలం విక్రయాలపైనే శ్రద్ధ వహించకుండా వినియోగదారుల భద్రతకు కూడా పెద్దపీట వేయాలన్నారు.ప్రతి షాప్ మధ్యలో మూడు అడుగుల దూరం ఉండాలన్నారు. అగ్నిమాపక పరికరాలను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఒకవేళ అగ్నిప్రమాదం జరిగితే వెంటనే ఆర్పేయడానికినీరు,ఇసుక వంటివి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దుకాణాల్లో పనిచేసే వారికి తగిన శిక్షణ ఇస్తామన్నారు.మరీ ముఖ్యంగా విక్రేతలు జిహెచ్ఎంసీ,విద్యుత్,అగ్నిమాపక శాఖ, పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.సురక్షిత వాతావరణంలో దీపావళి జరుపుకునేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# టిక్కెట్ తనిఖీలో ఒకే రోజులో అత్యధికంగా ఆదాయాన్ని ఆర్జించిన దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతీయ రైల్వేలోని అన్ని జోన్లలో అక్టోబర్ 13న దక్షిణ మధ్య రైల్వే ద్వారా ఇది ఉత్తమ టిక్కెట్ తనిఖీ ఆదాయం.దక్షిణ మధ్య రైల్వే దీపావళి, ఛట్ పండుగల సీజన్ నేపథ్యంలో రైలు ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు ప్రయాణించే భారీ రద్దీ దృష్ట్యా ఒక రోజంతా ముమ్మరంగా టిక్కెట్ల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టింది. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే జారీ చేసిన సూచనల మేరకు దక్షిణ మధ్య రైల్వేలోని ఆరు డివిజన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు , గుంటూరు మరియు నాందేడ్‌లలో తనిఖీ కార్యక్రమం జోన్ వ్యాప్తంగా నిర్వహించబడింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రత్యేక రోజున టికెట్ తనిఖీ కార్యకలాపాలలో జోన్ ఒకే రోజు అత్యధికంగా రూ.1.08 కోట్ల ఆదాయాన్ని సాధించింది. టికెట్ లేని ప్రయాణం లేదా అనధికారికంగా ప్రయాణించిన ప్రయాణీకుల నుంచి మొత్తం 16,105 కేసులను నమోదు చేసి, ఆ మొత్తాన్ని వసూలు చేయబడ్డాయి.

సాధారణంగా జోన్ సగటున రోజువారీ టికెట్ చెకింగ్లో దాదాపు 9,500 కేసుల నమోదుతో సుమారుగా రూ.47 లక్షల ఆదాయాన్ని సంపాదిస్తుంది. కానీ, దక్షిణ మధ్య రైల్వే చరిత్రలో ఒకే రోజు టికెట్ చెకింగ్ ఆదాయం రూ. కోటి దాటడం ఇదే తొలిసారి. ఒకే రోజు అత్యధిక టికెట్ చెకింగ్ ఆదాయం కూడా ఇదే. ఇటీవలే అత్యధికంగా 06.10.25న రూ. 92.4 లక్షలు వచ్చాయి. భారతీయ రైల్వేల అన్ని జోన్లలో కంటే 13.10.25న ఇదే అత్యుత్తమ టికెట్ చెకింగ్ ఆదాయం. విజయవాడ డివిజన్ అత్యధికంగా రూ. 36.91 లక్షలు, గుంతకల్లు డివిజన్ రూ. 28 లక్షలు, సికింద్రాబాద్ డివిజన్ రూ. 27.9 లక్షలు, గుంటూరు డివిజన్ రూ. 6.46 లక్షలు, హైదరాబాద్ డివిజన్ రూ. 4.6 లక్షలు మరియు నాందేడ్ డివిజన్ రూ. 4.08 లక్షలు టికెట్ చెకింగ్ ఆదాయాన్ని అందించాయి.ఈ టికెట్ చెకింగ్ డ్రైవ్ యొక్క ప్రధాన లక్ష్యం అధీకృత ప్రయాణీకులకు కలిగే అసౌకర్యాన్ని తగ్గించడం, ప్యాసింజర్ %డ% ఎక్స్‌ప్రెస్ రైళ్లలోని రిజర్వ్ , అన్‌రిజర్వ్ కోచ్‌లలో టికెట్ లేని %డ% అనధికారికంగా ప్రయాణించడాన్ని అరికట్టడంతో పాటుగా చెల్లుబాటు అయ్యే టికెట్ లేదా సరైన ప్రయాణ అధికారంతో ప్రయాణం చేయడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. టికెట్ లేని %డ% అనధికారికంగా ప్రయాణించే ప్రయాణికులను పట్టుకోవడంలో ప్రణాళిక ప్రకారం టికెట్ చెకింగ్ కార్యకలాపాలు నిర్వహించబడ్డాయి. సరైన ప్రయాణ అధికారంతో ప్రయాణించే ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కలుగజేస్తుంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ ప్రత్యేక తనిఖీ నిర్వహణ పై అన్ని డివిజన్ల వాణిజ్య సిబ్బంది, అధికారులను అభినందించారు. ఈ రకమైన కార్యాచరణ అధీకృత ప్రయాణం గురించి సాధారణ ప్రజలలో అవగాహన పెంచుతుందని మరియు టిక్కెట్ అమ్మకాలను పెంచడంలో కూడా సహాయపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# గొడవకు పాల్పడ్డ వారికి రెండు రోజుల జైలు శిక్ష

చార్మినార్, మేజర్ న్యూస్: ముర్గిచౌక్ వద్ద పరస్పర దాడులకు దిగిన 16మందికి రెండో తరగతి ప్రత్యేక న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించింది. వివరాలలోకి వెళ్లితే... ఈ నెల 11వ తేదీన 10 గంటలకు ముర్గి చౌక్ దగ్గర 16 మంది యువకులు వాళ్ళలో వాళ్ళు గొడవకి దిగగా డయల్ 100 ద్వారా అందిన సమాచారంతో హుస్సేని ఆలం పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిన నలుగురు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అక్కడ గొడవకు దిగే వారిని అదుపుచేసి వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. కానీ గొడవకు దిగిన వారు పోలీసుల హెచ్చరికలను లెక్కచేయకపోగా మరింత దాడులకు దిగడంతో పర్యవేక్షణ పోలీస్ అధికారి ఆంజనేయులు, ఉప పర్యవేక్షణ అధికారి ప్రవీణ్ కుమార్ వెళ్లి గొడవ సద్దుమణిగేలా చేసి వారిని హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి గొడవకు దిగిన వారికి కౌన్సిలింగ్ చేసి దాడులకు దిగి తప్పు చేసినందుకు గాను ఒకరిని ఒకరు గాయ పరుచుకున్నందుకు వైద్య సహాయం తర్వాత వారిపై పెట్టీ కేస్ సీపీ యాక్ట్ 70బీ,221 భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసి ప్రత్యేక రెండవ తరగతి ప్రత్యేక న్యాయ స్థానం లో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తులు ఎం స్వామి (ప్రత్యేక రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి) 16 మంది ముద్దాయిలకు 2 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ పోలీస్ అధికారి గారూ ఆంజనేయులు ఉప పర్యవేక్షణ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఎక్కడైనా గొడవ జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొంటే సహించేది లేదని హెచ్చరించారు.

**దీపావళి పండుగ సందర్భంగా రైలు ప్రయాణీకులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి**

హైదరాబాద్,మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే రాబోయే దీపావళి పండుగ సీజన్ నేపథ్యంలో, రైళ్లలో, రైల్వే ప్రాంగణాలలో బాణసంచా/మండే స్వభావం గల వస్తువులను వెంట తీసుకుని వెళ్లడాన్ని నిరోధించడానికి తనిఖీలు చేపడుతోంది. రైళ్లలో లేదా స్టేషన్లలో అటువంటి వస్తువులను తీసుకెళ్లడం వలన భద్రతకు తీవ్ర ముప్పు కలిగిస్తుంది. ఇది చుట్టుపక్కల ఉన్న ప్రయాణీకులందరికీ అత్యంత అసురక్షిత పరిస్థితిని సృష్టిస్తుంది.

రైలు ప్రయాణీకులు, ప్రయాణీకుల భద్రతకు, రైల్వే ఆస్తులకు హాని కలిగించే మండే స్వభావం గల వస్తువులు / పేలుడు పదార్థాలు / బాణసంచాలను రైళ్లలో తీసుకెళ్లకూడదని సూచించడమైనది. రైలులో మండే, పేలుడు స్వభావం గల వస్తువులను తీసుకెళ్లడం రైల్వే చట్టం 1989లోని సెక్షన్ 164, 165 ప్రకారం రూ.1000 వరకు జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించదగిన నేరం.దక్షిణ మధ్య రైల్వే భద్రత దృష్ట్యా రైళ్లలో బాణసంచా లేదా ఇతర మండే పదార్థాలను తీసుకెళ్లడం శిక్షార్హమైన నేరం అనే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, రైళ్లలో లేదా రైల్వే ప్రాంగణంలో బాణసంచా లేదా ఇతర పేలుడు/మండే స్వభావం గల వస్తువులను లగేజీ/పార్శిల్‌గా తీసుకెళ్లవద్దని, రైల్వేలతో సహకరించాలని రైలు వినియోగదారులందరిని హెచ్చరిస్తోంది. ప్రజా భద్రత దృష్ట్యా, రైళ్లలో లేదా స్టేషన్లలో బాణసంచా లేదా ఏదైనా ఇతర అనుమానాస్పద / ప్రమాదకరమైన పేలుడు / స్వభావం గల పదార్థాలను గమనించినట్లయితే, రైల్వే వారు అవసరమైన చర్యలను తీసుకునే నిమిత్తం వెంటనే సమీపంలోని రైల్వే సిబ్బందికి తెలియజేయవచ్చు లేదా హోభద్రతా హెల్ప్‌లైన్ –139 కాల్ చేయగలరని దక్షిణ మధ్య రైల్వే కోరుతోంది.దక్షిణ మధ్య రైల్వే రైళ్లలో ప్రయాణీకులకు సురక్షితమైన, ఇబ్బంది లేని రైలు ప్రయాణాన్ని నిర్ధారించడానికి రైలు ప్రయాణీకుల సహకారాన్ని కోరుతుంది.

# వావ్ అనిపించిన జాతీయ కవి సమ్మేళనం కూచిపూడి నృత్యం , సంగీత విభావరి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : యువ తేజ్ ట్రస్ట్ మరియు కలాం విజన్..ఆధ్వర్యంలో వావ్ అనిపించిన జాతీయ కవి సమ్మేళనం కూచిపూడి నృత్యం , సంగీత విభావరి....... వావ్ మ్యూజిక్ అధినేత పి.వి. లక్ష్మి.. యువ తేజం ట్రస్ట్ ఫౌండర్ ఎస్.కె కరిముల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు సాగినది.. ఈ కార్యక్రమంలో అనేకమంది సాహితీ వేత్తలు, కవులు , పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతిగా ప్రముఖ సాహిత్య వేత్త మరియు విశ్లేషకులు అయినా జ్యోతిబాయ్ పూలే విద్యాలయ ప్రిన్సిపల్ డా%అఱ% సి, నారాయణస్వామి సభాధ్యక్షులుగా వ్యాఖ్యాతగా సభను రంజింప చేసినారు,. కవి సమ్మేళనంలో ముగ్గురు ప్రముఖ కవులు శ్రీ నారాయణ స్వామి తిరుపతి వాసి,మ దాదాపు అనేక కవి సమ్మేళనాలను నిర్వహించి ఆ కార్యక్రమానికి వన్నెతెచ్చిన ఏకైక మహిళా మూర్తి సాహితీవేత్త డా%అ అ% రాధా కుసుమ కు మరియు సాహితీవేత్త రచయిత విశ్లేషకులు ఆయన కేశవరాజు వెంకట ప్రభాకర్ రావు, ఖమ్మం, ఈ ముగ్గురికి ఈ సంవత్సరము "కాళోజీ"నారాయణరావు పేరిట నంది పురస్కారమ కి అందజేసినారు, అలాగే అటు సమాజసేవలో మరియు విద్యార్థుల లకు తమ ప్రసంగాల ద్వారా ప్రేరణ కల్పిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న కస్తూరిబా గర్ల్స్ విద్యాలయాలు , జ్యోతిబాపూలే విద్యాలయాలు సోషల్ వెల్ఫేర్ మరియు ట్రైబల్ ఏర్పాట్లు ఉన్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు ఎగ్జామినేషన్ మెటీరియల్ తో అనేక కార్యక్రమాలు చేస్తూ వారి ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తూ ఉన్న శ్రీమతి పివిపి ఆంజనీ కుమారికి సావిత్రిబాయి పూలే నంది పురస్కారం అందుకున్నారు, మరొక సామాజికవేత్త కరిముల్లా అబ్దుల్ కలాం నంది పురస్కారం అందుకున్నారు, ఇంకనుండి ప్రతి సంవత్సరం జాతీయ కవి సమ్మేళనం నిర్వహిస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తూ తమ కలము గళం ద్వారా అవగాహన కల్పిస్తూ సమాజాన్ని మేలుకొలుపు గా ఉన్న వారిని ముగ్గురికి ఉత్తమ జాతీయ నంది పురస్కారాలు ఇస్తాము అని యువతేజము ట్రస్ట్ మరియు కలాం విజన్ అడ్మిన్ శ్రీమతి పివిపి ఆంజనీ కుమారి సభా ముఖముగా ప్రకటించినారు, యువ తేజం ట్రస్ట్




కరిముల్లా మాట్లాడుతూ ఈ సంవత్సరం సామాజిక సేవలో నాకు అంజనీ కుమారికి సావిత్రిబాయి పూలే మరియు యువ తేజం ట్రస్ట్ ఫౌండర్ కరిముల్లా అబ్దుల్ కలాం నంది పురస్కారంలు ఇరువురు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది ,మా బాధ్యత ఇంకా సమాజం పట్ల మా బాధ్యత పెరిగినది అన్నారు, అలాగే ప్రముఖ కూచిపూడి భరతనాట్య గురు రాధా శేఖర్, శోభ నాయుడు నంది పురస్కారము అందుకున్నారు, సంగీత విభావరిలో ప్రముఖ గాయని మల్లాది కనకదుర్గ లతా మంగేష్కర్ లైఫ్ టైం ఆచీవ్మెంట్ నందిపురస్కారమ్ గాను హిందీ చిత్ర సంగీతంలో అందుకున్నారు, మరియొక గాయని ఇప్పుడిప్పుడే తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేస్తున్నా వావ్ మ్యూజిక్ అధినేత పి.వి లక్ష్మి వాణి జయరాం గోల్డెన్ లైఫ్ టైం అచీవ్మెంట్ నంది పురస్కారం యువతేజం ట్రస్ట్ ద్వారా 2025 కి అందుకున్నారు, ప్రముఖ గాయకుడు సంగీత దర్శకుడు శ్రీ రమణారెడ్డి ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం గ్లోబల్ లైఫ్ టైం అచవ్మెంట్ నంది పురస్కారం 2025 కి గాను అందుకున్నారు, మరియొక గాయకుడు సుబ్బరామన్ నంది పురస్కారం అందుకున్నారు ఎస్పీ బాలసుబ్రమణ్యం పేరు మీద నంది పురస్కారం అందుకున్న వారు శ్రీ రామోజీ, బాలాజీ ఆర్ట్స్ నేత మరియు జీ వినయ్ కుమార్ %=, రాతీఅఅఅఖుం,చీ%. శ్రీనివాస్ శ్రీమతి సి. అనురాధ శ్రీమతి సి, భారతి శ్రీమతి శశిరేఖ ఉన్నారు, ఎస్పీ బాలసుబ్రమణ్యం ఎక్సెంట్ అవార్డ్స్ 20 25 పేరు మీద ఎం కామేష్, వేణుగోపాల్, శ్యాంబాబు ,సిహెచ్ ప్రసాద్ ,ఎం మణి బాబు శ్రీమతి సిహెచ్, ప్రసన్న, వై పద్మ, వి,సావిత్రి, భాగ్యలక్ష్మి కే మురలి డి మురలి రణధీర్ ఎమ్ రవి ఐ సుబ్రహ్మణ్యం ఎస్ జి నాయుడు ఆర్ శరణ్ భరద్వాజ, కే, అమృతవల్లి %రూ%, సిరి , సమాజ సేవలో వేమూరి రాజా రాణి హైదరాబాద్ టీవీ సుజాత కుమారి, పల్నాడు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, శ్రీమతి సుధారాణి కృష్ణంరాజు హైదరాబాదు, శ్రీమతి నీలిమ ప్రిన్సిపాల్ కస్తూరిబా విద్యాలయం వరంగల్, రవికుమార్ ఉపాధ్యాయుడు వరంగల్ జై బాలమణి జడ్చర్ల వి వేణుగోపాల్ జడ్చర్ల ఎండి అల్లావుద్దీన్ నల్లగొండ ఇలా అనేకమంది సామాజిక సేవలో సాహిత్య సంగీత నృత్య విభాగాలలో యువ తేజం ట్రస్ట్ మరియు కలాం విజన్ వావ్ మ్యూజిక్ తరఫున అనేకమంది ఈ పురస్కారాలు అందుకున్నారు సాహిత్యం సంగీతము నృత్యాన్ని ఒకే వేదిక మీద ప్రదర్శించడము మరియు అవార్డ్స్ ఇవ్వడం చాలా ఆశ్చర్యంగా అద్భుతంగా ఉంది అని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన డి సి పి రామదాస్ తేజావత్ నాయక్ అన్నారు, ఈ కార్యక్రమంలో దరువు అంజన్న మరియు ప్రొవిసర్ అర్జున్ రావు డైరెక్టర్ ఆఫ్ ఆర్కియాలజీ మ్యూజియం హైదరాబాద్ బదే సాబ్ తెలుగు సాహితీ చైతన్య సమితి అధినేత మరియు కుసుమ ధర్మన్న కళా పీఠం అధినేత రాధా కుసుమ, నృత్యకారిణి నాట్య గురువు శ్రీమతి రాధా శేఖర్ అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం సిటీ కల్చరల్ ఆర్టీసీ ఎక్స్ రోడ్స్ నందు తేదీ 12 .10.2025 హైదరాబాదు నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగినది ఆ తర్వాత సినీ సంగీత విభావరి మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 9 గంటల 30 నిమిషాలు వరకు కొనసాగినది.

# 108 అంబులెన్స్ వాహనంలో తనిఖీలు నిర్వహించిన జిల్లా మేనేజర్ తిరుపతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 108 అంబులెన్స్‌లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను జిల్లా మేనేజర్ తిరుపతి పరిశీలించారు. స్టాఫ్‌ను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. వ ం గ ళ వా ర ం ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసు సంస్థ అధికారులు డాక్టర్ బాగిష్ మిశ్రా, డాక్టర్ మిస్టర్ మధుసుధన్ (ఇఎంఎల్‌సి ట్రైనర్), మిస్టర్ తిరుపతి (జిల్లా మేనేజర్, మేడ్చల్ డిస్ట్రిక్ట్) జెఎన్‌టియు బోరబండా 108 వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో బృందం అన్ని వైద్య పరికరాలు సరైన పని స్థితిలో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అంబులెన్స్ లో ఉన్న అత్యవసర ఔషధాల గడువు తేదీలను తనిఖీ చేసి, మందులు, తగినంత స్టాక్ లభ్యతను పరిశీలించారు. ఫైలట్లు, ఈఎంటిల మధ్య హ్యాండ్‌ఓవర్, టేకోవర్ విధానాలను చర్చించారు. ఈ తనిఖీ సందర్భ కార్యాచరణ సామర్థ్యాన్ని, ప్రామాణిక ప్రోటోకాల్‌లకు అనుగుణంగా ఉండేలా లక్ష్యంగా పెట్టుకుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమములో జేఎన్టీయూ బోరబండ 108 సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు బ్యాంకులన్నింటినీ జాతీయకరణ చేయాలి

## ఎ.ఐ.బి.ఈ.ఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ఆర్థికాభివృద్ధి, జాతీయ సంపద, ప్రజాధనం పరిరక్షణ కోసం ప్రైవేటు బ్యాంకులన్నింటినీ జాతీయకరణ చేయాలని ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( ఎ.ఐ.బి.ఈ.ఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్వాంతంత్రం అనంతరం నాటి పాలకులు బ్యాంకులను జాతీయకరణ చేయగా, నేటి పాలకులు జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరిస్తూ వారి బినామీలైన కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల ప్రజా సంపదను దోచి పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్ యూనియన్స్ సెల్ ( ఎ.ఐ.బి.ఈ.ఎ) ఇచ్చిన పిలుపు మేరకు ప్రైవేటు బ్యాంకుల ఉద్యోగులు హైదరాబాద్, గన్ ఫౌండ్రి, చిరాగ్ అలీ లైన్ కరూర్ వైశ్యా బ్యాంక్ డివిషనల్ కార్యాలయం వద్ద సామూహిక ప్రదర్శన నిర్వహించారు. ఉద్యోగుల ప్రదర్శనను ఉద్దేశించి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థను బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం ధ్వంసం చేస్తున్నదని విమర్శించారు. మరోవైపు బ్యాంకులను ప్రైవేటీకరిస్తూ కొంత మంది కార్పొరేట్ శక్తులు, వ్యక్తుల చేతులకు అప్పగిస్తూ వేల కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేయాలని, ఆ బ్యాంకులలో అవసరమైన మేరకు రెగ్యులర్ క్లరికల్, సబ్ స్టాఫ్ కేడర్ నియమించాలని రాంబాబు డిమాండ్ చేశారు. ఫెడరల్ బ్యాంకులో ఉద్యోగులపై వేధింపులను ఆపాలని, సి.ఎస్.బి సాధ్యమైనంత తొందరగా వేతన సవరణ చేయాలని, అన్ని ప్రైవేటు బ్యాంకులలోని పెన్షనర్లకు ఎక్స్ గ్రేసియా వర్తింపజేయాలని, నైనిటాల్ బ్యాంక్ విక్రయాన్ని వెంటనే నిలుపుదల చేసి, దానిని బ్యాంక్ ఆఫ్ బరోడాలో విలీనం చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ)ను కోరారు. ప్రైవేటు బ్యాంకులలో పనిచేస్తున్న సి టు సి ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా క్రమబబద్దీకరించాలని, ప్రైవేటు బ్యాంకులలో సి.బి.డి.టి మినహాయింపుతో పెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రదర్శనలో ఎపి%డ%టీఎస్ బ్యాంకు ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు టి. రవీంద్రనాథ్, ఉప ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, కార్యదర్శులు శైలేంద్ర, వినోద్, నల్లపు రెడ్డి, ప్రైవేట్ సెక్టార్ బ్యాంక్ యూనియన్స్ సెల్ ప్రధాన కార్యదర్శి మధుసుదన్, కరూర్ వైశ్యా బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సాయి శంకర్, ఫెడరల్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కర్ణాటక బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వయోధక పాత్రికేయుల సంఘం ప్రచురించిన 20 పుస్తకాలు అందజేత

హైదరాబాద్, మేజర్ న్యూస్: వయోధిక పాత్రికేయ సంఘం ప్రచురించిన దాదాపు 20 పుస్తకాలను తెలంగాణా మీడియా అకాడమీ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి కి అందజేస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో సీనియర్ పాత్రికేయులు ఎస్ హెచ్ ఫాసిల్ , ఎన్ శ్రీనివాసరెడ్డి , బి ఎస్ రామకృష్ణ , కే లక్ష్మణరావు, బి జగన్ మరియు మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు ఈ చిత్రంలో ఉన్నారు. ఈ పుస్తకాలను మీడియా అకాడమీ లైబ్రరీలో చేర్చుతామని అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి చెప్పారు.



## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

▶▶ మాజీ ఎమ్మెల్యేతో కలిసి ఇద్దరు మృతుల కుటుంబాలకు రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేసిన ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 14): కడ్తాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఇద్దరు మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు మంగళవారం కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండ గ్రామపంచాయతికి చెందిన నేనావత్ సోమ్లా గుండెపోటుకు గురై మంగళవారం మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, స్థానిక నాయకులతో కలిసి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ సోమ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈనెల 13న కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన జల్కం శేఖర్ రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారు శేఖర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాక ఋష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని దశరథ్‌నాయక్ మృతుడి కుటుంబీకులకు అందజేసి భరోసానిచ్చారు. నివాళులర్పించినవారిలో ముదివెన్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు జోగు వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య, హరిచంద్ నాయక్, శ్రీను నాయక్, పొట్టి శ్రీను, వినోద్, గోపాల్, మహేష్, శంకరయ్య, సక్రు, సిహెచ్ మహేష్ , శ్రీకాంత్, చందర్, శంకర్ నాయక్, వెంకటేష్ , ముత్యాలు, బిక్షపతి, సురేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ఉత్కృష్ట అవార్డుకు ఎంపికైన హెూంగార్డు మూలి కృష్ణ

యాచారం,మేజర్ న్యూస్ (అక్టోబర్ 14 ) : యా చారం మండల కేంద్రం లోని కుర్మిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణకు పోలీస్ శాఖలో అరుదైన సేవలు అందిం చినందుకు ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందిం చారు. మూలి కృష్ణ సామాన్య కుటుంబంలో జన్మించి చిన్న వయ సులోనే పోలీస్ హెూం గార్డు వృత్తిలో చేరారు. భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని దైవంగా భావించి విధులు నిర్వహించిన మూలి కృష్ణను, విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేశారు. పురస్కారాన్ని మంగళవారం తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మూలి కృష్ణకు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ తన ఆనందాన్ని పంచుకుంటూ, పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం తనకు లభించిందని పేర్కొన్నారు.

## నార్సింగి లోని రేషన్ షాపులను స్థానికులకే కేటాయించాలి: మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలో ఉన్న రేషన్ షాపులను స్థానికులకు కేటాయించాలని మంగళ వారం రాజేంద్రనగర్ ఆర్డిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్సింగి గ్రామంలో ఉన్న రేషన్ షాప్ 3వ నెంబర్, 4 వ నెంబర్ షాపులను స్థానికులకు కాకుండా గతంలో అధికారులు స్థానికేతురులకు కేటాయించారన్నారు. ప్రస్తుతం 3,4 రేషన్ షాప్ లను నిర్వహిస్తున్న రాజు నాయక్, శ్రవణ్ నాయక్ లు తప్పుడు ఆధారాలు చూపి రేషన్ షాపులను పొందారు అని ఆరోపించారు. వారు నార్సింగి కి గ్రామానికి చెందినవారు కారని ఒకరు మహబూబ్ నగర్, మరొకరు కరీంనగర్ చెందినవారు అని పేర్కొన్నారు. తప్పుడు ధృవ పత్రాలను చూపించి నార్సింగి లోని ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రేషన్ షాపులను వీరు అక్రమంగా పొందారు అని మండిపడ్డారు. నార్సింగి గ్రామంలో ఎస్టి సామాజిక వర్గం లోని చాలామంది నిరుపేదలు ఎలాంటి ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి పేదలకు ఈ రేషన్ షాపులను కేటాయించాలని ఆమె అధికారులను కోరారు. స్థానిక మహిళలు లక్ష్మి సంతోషి లతో కలిసి మంగళవారం ఆర్డిఓ కార్యాలయం లోని గిరిజ అధికారానికి ఫిర్యాదు చేశామన్నారు. త్వరలోనే ఆర్డిఓ అధికారులు పూర్వాపురాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

## బిజెయంసిలోని అపరిశుభ్రంగా ఉన్న హోటళ్లపై కొరడా ఝులుపించిన అధికారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 14) పేరు గొప్ప ఊరు దిబ్బలా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హోటళ్ల నిర్వహణ ఉండ డంతో. కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట హంగు ఆర్భాటాలతో కస్టమర్లను ఆకర్షించుకుంటూ . ఆకాశాన్ని తాకేలా ధరలను పెట్టి నాసిరకం ఆహార పదార్థాలను వినియోగదారులకు హోటల్ లో యజమానులు అందజేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఎంతో పేరుగాంచిన ఉడిపి రాఘవేంద్ర హోటలో ఇడ్లీలో పురుగులు రావడంతో కమిషనర్ హోటల్ నిర్వహణపై తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న పలు హోటలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రంగా ఉన్న హోటల్ లపై కార్పొరేషన్ అధికారులు జరిమానాలు విధించారు. ఇందులో భాగంగా ఉడిపి శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ యజమానికి 28 వేల రూపాయల జరిమానాలను వేశారు. ఈ మేరకు కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హోటల్ నిర్వాహకులు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహార పదార్థాలను సరఫరా చేయాలని లేనియెడల వాటిని గుర్తించి జరిమానాలతో పాటు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది రామాంజనేయులు, మల్లేష్, యాదగిరి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్:14): మంగళవారం నాడు ఉదయం స్థానిక ఎం పి డి ఓ. కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ అద్యక్షనలో జరిగిన ధిస మావేశంలో ఎం పి డి ఓ. మాట్లాడుతూ మండలములోని అన్ని గ్రామాల కార్యదర్శుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎలా జరుగుతు న్నాయి అని ఆయన ప్రశ్నించారు. మీ మి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టే లబ్ధిదారులకు అన్ని విధాలా సర్దిచెప్పి వారిని ఉత్తేజ పరిచే విధంగా సహాయ చర్యలు తీసుకోవాలి అని ఆయన అన్నారు. కాని ఏ గ్రామములో నైనా ప్రభుత్వ నిబంధనల కు విరుద్ధంగా ఇళ్లు నిర్మించి ఉంటే వాటిపై దృష్టి పెట్టా లాని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. కొన్ని గ్రామాలలో నాకు ప్రభుత్వ నిబంధనల ను కాతరు చెయ్యకుండా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నారని నాకు తెలిసిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లు నిర్మించి ఉంటే వాటిపై కటిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే మి మి గ్రామాలలో తాగునీటి సరఫరా, కానీ శానిటేషన్, ఇంటి పన్నులు, కరెంట్ ఛార్జీలు, మరియూ ఉపాధి హామీ పథకం లో పనిచేయుచున్న కూలీల ఆధార్ కార్డు లను అప్డేట్ చెయ్యండి, ఈ కే వై సీ పూర్తిచేయాలని ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారి హనుమంత్ రెడ్డి, యు. సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.